


# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499

GST No.37ACDFM5465G1Z1


అగ్రస్థానాల్లోనే అభిషేక్, ఇషాన్




సంపుటి : 14 | సంచిక :94 | తెలంగాణ ఆంధ్రప్రదేశ్ | ఎడిటర్ : మహేష్ యాదవ్ | 03-04-2026 | పేజీలు :12 | వెల :03/-


# భూభారతి పోర్టల్‌తో భూమి సేవలకు కొత్త దిశ



రాష్ట్రంలో భూమి, సర్వే, రిజిస్ట్రేషన్ సేవలను ఒకే వేదికపైకి తీసుకువస్తూ రూపొందించిన ఇంటిగ్రేటెడ్ భూభారతి పోర్టల్‌ను 45 రోజుల పాటు పరిశీలించి, అవసరమైన మార్పులు చేసి జిల్లాకో మండలంలో అమలు చేస్తామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ప్రకటించారు. గురువారం రంగారెడ్డి జిల్లా ఆమనగల్ మండలం మిఠాయిపల్లి గ్రామంలో జరిగిన గ్రామసభలో ఆయన ఈ పోర్టల్‌ను లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నేతృత్వంలో రెవెన్యూ శాఖలో విప్లవాత్మక సంస్కరణలు చేపడుతున్నామని తెలిపారు. ఆమనగల్‌తో పాటు ఖమ్మం జిల్లా కుసుమంచి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట, సంగారెడ్డి జిల్లా వట్‌పల్లి, నారాయణపేట జిల్లా కొస్గి మండలాల్లో ఈ పోర్టల్‌ను ప్రయోగాత్మకంగా అమలు చేస్తున్నట్లు వెల్లడించారు. ఇంటిగ్రేటెడ్ భూభారతి పోర్టల్ ద్వారా ప్రజలు ఎటువంటి కార్యాలయాలకు వెళ్లకుండా తమ స్మార్ట్ ఫోన్ ద్వారానే అన్ని సేవలను పొందవచ్చని మంత్రి తెలిపారు. భూమికి సంబంధించిన రికార్డులు, నమోదు, సర్వే వివరాలు ఒకే వేదికలో అందుబాటులో ఉంటాయని చెప్పారు. ఈ విధానం ద్వారా పారదర్శకత పెరుగుతుందని, అవినీతి తగ్గుతుందని అభిప్రాయపడ్డారు. గతంలో అమలైన విధానాల కారణంగా 9.52 లక్షల సాదాబైనామా దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయని, వాటికి త్వరితగతిన పరిష్కారం చూపిస్తామని మంత్రి స్పష్టం చేశారు. సాగులో ఉన్న భూములపై హక్కులను ధృవీకరించి, అర్హులకే పట్టాలు ఇవ్వడానికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. గ్రామాలు మున్సిపాలిటీలుగా మారిన ప్రాంతాల్లో కూడా ఈ విధానం వర్తించేలా మార్పులు చేస్తున్నామని చెప్పారు. భూమి వివరాలకు ఆధార్ తరహాలో ప్రతి సర్వే నంబర్‌కు భూధార్ నంబర్ కేటాయించనున్నట్లు మంత్రి తెలిపారు.

# ఇది ఒక చరిత్ర -సీఎం చంద్రబాబు నాయుడు



తిరుపతి జిల్లా సూళ్లూరుపేట నియోజకవర్గ పరిధిలోని నాయుడుపేటలో నిర్మించిన టిడ్కో ఇళ్లను సీఎం చంద్రబాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు ఆయన ఇంటి పత్రాలను అందజేశారు. 2 అనంతరం ప్రజావేదిక సభలో సీఎం చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ.. మార్చి నెలలో మొన్ననే ఉగాది, నిన్న రంజాన్ జరుపుకున్నామన్నారు. ఈ రోజు 2,50,893 మందికి ఇళ్ల పండుగ జరుపుకుంటున్నామని పేర్కొన్నారు. ఇది ఒక చరిత్ర అని అభివర్ణించారు. తిరుపతి జిల్లా సూళ్లూరుపేట నియోజకవర్గ పరిధిలోని నాయుడుపేటలో నిర్మించిన టిడ్కో ఇళ్లను సీఎం చంద్రబాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు ఆయన ఇంటి పత్రాలను అందజేశారు. అనంతరం ప్రజావేదిక సభలో సీఎం చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ.. మార్చి నెలలో మొన్ననే ఉగాది, నిన్న రంజాన్ జరుపుకున్నామన్నారు. ఈ రోజు 2,50,893 మందికి ఇళ్ల పండుగ జరుపుకుంటున్నామని పేర్కొన్నారు. ఇది ఒక చరిత్ర అని అభివర్ణించారు.

# లోకేశ్ పిలుపు -దీపాలతో మిన్నంటిన సంబరాలు



రాజధాని అమరావతి చట్టబద్ధత బిల్లు పార్లమెంట్ ఉభయ సభల్లో ఆమోదం పొందింది. దీంతో రాష్ట్రవ్యాప్తంగా సంబరాలు మిన్నంటాయి. ఈ సందర్భంగా గురువారం రాత్రి 7 గంటలకు దీపాలు వెలిగించాలని ప్రజలకు ఏపీ ఐటీ, విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ ప్రజలకు పిలుపునిచ్చారు. రాజధాని అమరావతి చట్టబద్ధత బిల్లు పార్లమెంట్ ఉభయ సభల్లో ఆమోదం పొందింది. దీంతో రాష్ట్రవ్యాప్తంగా సంబరాలు మిన్నంటాయి.లోకేశ్ పిలుపు..ఈ సందర్భంగా గురువారం రాత్రి 7 గంటలకు దీపాలు వెలిగించాలని ప్రజలకు ఏపీ ఐటీ, విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ ప్రజలకు పిలుపునిచ్చారు.వెలిగించిన దీపాలతో సెల్ఫీలు దిగి సోషల్ మీడియాలో పోస్ట్ చేయాలని ప్రజలకు నారా లోకేశ్ సూచించారు.

# ఇరాన్‌పై సంపూర్ణ విజయం :ట్రంప్



వాషింగ్టన్: ఇరాన్ యుద్ధంలో అమెరికా లక్ష్యాలు నెరవేరాయని అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అన్నారు. ఇరాన్‌పై అమెరికా సంపూర్ణ విజయం సాధించిందని కూడా ట్రంప్ పేర్కొన్నారు. అమెరికా ప్రజలను ఉద్దేశించి ప్రసంగిస్తూ ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేశారు. రాబోయే వారాల్లో ఇరాన్‌పై దాడిని తీవ్రతరం చేస్తామని, యుద్ధంలో ఆ దేశం నాశనమైందని ట్రంప్ అన్నారు. ఇరాన్ క్షిపణి నిల్వలు, నౌకాదళ, వాయుసేనలను ధ్వంసం చేశామని ట్రంప్ మీడియాకు తెలిపారు. ఇరాన్‌లో లక్ష్యాన్ని చేరుకున్నందుకు ఇప్పుడు సంబరాలు జరుగుతున్నాయని ట్రంప్ అన్నారు. ఇరాన్‌పై సైనిక చర్యలో పాల్గొన్న అమెరికా సైనికులను ట్రంప్ అభినందించారు. వెనిజులాలో ఆపరేషన్ నిర్వహించిన సైనికులను కూడా ట్రంప్ అభినందించారు.

# తీవ్ర ఆర్థిక సంక్షోభ దిశగా భారత్



న్యూఢిల్లీ: దేశం తీవ్రమైన ఆర్థిక సంక్షోభం దిశగా సాగుతోందని మాజీ ప్రధాన ఆర్థిక సలహాదారు (సిఇఎ) అరవింద్ సుబ్రమణ్యం హెచ్చరించారు. యుద్ధం వల్ల చమురు, గ్యాస్, ఎరువుల సరఫరా నిలిచిపోవడం వల్ల దేశ జిడిపి 1 శాతం పైగా పడిపోయి, ద్రవ్యోల్బణం 1.5 శాతం పెరిగే అవకాశం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఇచ్చే సబ్సిడీలు ఎంతో కాలం కొనసాగవని, చివరికి సామాన్యుడిపై ధరల భారం పడక తప్పదని విశ్లేషించారు. పశ్చిమాసియాలో నెలకొన్న యుద్ధం కారణంగా భారత ఆర్థిక వ్యవస్థ తీవ్రమైన స్తబ్దత ముప్పులో ఉందన్నారు. అంతర్జాతీయంగా చమురు, సహజ వాయువు, ఎరువుల సరఫరా గొలుసు దెబ్బతినడం వల్ల భారత్ వంటి దిగుమతులపై ఆధారపడిన భారత్ రెండంచుల నష్టాన్ని చవి చూడబోతోందని ఆయన హెచ్చరించారు. ఇప్పటికే గ్యాస్ కొరత కారణంగా రెస్టారెంట్లు మూతపడటం వంటి ఆర్థిక మందగమన సంకేతాలు క్షేత్రస్థాయిలో కనిపిస్తున్నాయని ఆయన గుర్తు చేశారు.

# అమరావతికి రాజ్యసభలోనూ ఆమోదం



న్యూఢిల్లీ బ్యూరో : ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అమరావతికి చట్టబద్ధత కల్పించే బిల్లుకు రాజ్యసభలోనూ ఆమోదం లభించింది. దీంతో ఈ బిల్లుకు పార్లమెంట్ ఉభయ సభల ఆమోదముద్ర ప్రక్రియ ముగిసింది. అనంతరం ఈ బిల్లును కేంద్ర ప్రభుత్వం రాష్ట్రపతికి పంపనుంది. ఈ బిల్లుపై రాష్ట్రపతి ద్రౌపది ముర్మ సంతకం చేసిన తరువాత గెజిట్ నోటిఫికేషన్ విడుదలకానుంది. గురువారం రాజ్యసభలో కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి నిత్యానంద రారు బిల్లును ప్రవేశపెట్టనున్నారు. అనంతరం రాజ్యసభ చైర్మన్ సిపి రాధాకృష్ణన్ ఈ బిల్లుపై చర్చకు అనుమతి ఇచ్చారు. ఈ చర్చలో 11 పార్టీలు నుంచి 18 మంది సభ్యులు పాల్గొన్నారు. అయితే వైసిపి రాజ్యసభలో కూడా బిల్లును వ్యతిరేకించి సభ నుంచి వాకౌట్ చేసింది.కాంగ్రెస్ రాజ్యసభ సభ్యురాలు రేణుకా చౌదరి చర్చను ప్రారంభిస్తూ రాజధాని బిల్లు రైతుల విజయమని అన్నారు. ఉద్యమ సమయంలో రైతులను, మహిళలను తీవ్రంగా హింసించారని, ఎంత మంది వేధించినా రైతులు తమ నిరసనలు ఆపలేదన్నారు. ఏపి రాజధానిపై 12 ఏళ్లుగా అస్ప ష్టత ఉందన్నారు. అస్పష్టత వల్లే పెట్టుబడులు కూడా వెనక్కి వెళ్లాయని తెలిపారు.

# కేజీ బేసిన్ గ్యాస్‌లో సగం రాష్ట్రానికివ్వాలి




అమరావతి బ్యూరో : కృష్ణా గోదావరి (కెజి) బేసిన్‌లో ఉత్పత్తి అయ్యే చమురు, సహజ వాయువులో రాష్ట్ర అవసరాలకు సగం కేటాయించాలని సిపిఎం ఆధ్వర్యాన జరిగిన రౌండ్‌టేబుల్ సమావేశంలో వక్తలు డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రజలకు చెందాల్సిన సహజ వనరులను కార్పొరేట్లకు కట్టబెట్టొద్దని డిమాండ్ చేశారు. సిపిఎం రాష్ట్రకమిటీ ఆధ్వర్యంలో ఆ పార్టీ రాష్ట్రకార్యదర్శి వి శ్రీనివాసరావు అధ్యక్షతన రౌండ్‌టేబుల్ సమావేశం విజయవాడలోని బాలోత్సవ భవన్‌లో గురువారం జరిగింది. ప్రధాన తీర్మానాన్ని శ్రీనివాసరావు ప్రవేశపెట్టి మాట్లాడారు. రాష్ట్ర వనరులను అంబానీ, అదాని దోచుకెళ్లేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సహకరిస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# బీటలు వారుతున్న పునాది విద్య



విద్యార్థులను భావిభారత పౌరులుగా తీర్చిదిద్దడానికి ప్రాథమిక పాఠశాలలు మొదటి స్తంభాలు. బాలలందరికి ప్రాథమిక విద్య సజావుగా సమకూరితే ఆ జాతికి ఆర్థిక అభ్యున్నతి చేకూరుతుంది. కానీ, మన ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఉచిత విద్య లభిస్తున్నప్పటికీ అందులో నాణ్యత నేతిబీర చందంగా మారింది. దీనికి ప్రధాన కారణం- తరగతి గదిలో విద్యార్థుల తలకాయల ఆధారంగా ఉపాధ్యాయులను కేటాయించడం. ప్రాథమిక వ్యవస్థలో 30 మందికి ఒక ఉపాధ్యాయుడు అనే నిబంధన కారణంగా చాలా ప్రభుత్వ పాఠశాలల్లో గుణాత్మక విద్య అందని ద్రాక్షగా మారింది. రాష్ట్రంలో 36శాతం ప్రాథమిక పాఠశాలలు ఒకే ఉపాధ్యాయుడితో నడుస్తున్నాయి. 82శాతం ప్రాథమిక బడుల్లో బహుళ తరగతి బోధన నడుస్తున్నది. పిల్లలకు కనీస అభ్యసన సామర్థ్యాలు బోధించడం కూడా కష్టంగా మారింది. తొలి చదువులు సతమతమవుతున్నాయి. 434 సిఫారసులతో విద్యా విధాన పత్రాన్ని ప్రభుత్వానికి 2026 ఫిబ్రవరి 26న అందించింది.

# తెలుగు జాతి గౌరవం అమరావతి



గుంటూరు జిల్లా ప్రతినిధి :ప్రపంచంలో ఉత్తమ రాజధానిగా తీర్చిదిద్దుతాం. బిల్లు ఆమోదం తరువాత సంబరాల్లో పాల్గొన్న సిఎం చంద్రబాబు. శంకుస్థాపన చేసిన ప్రదేశంలో పూజలు, సాష్టాంగ ప్రణామం. తెలుగు జాతి గుండె, జాతి గౌరవం అమరావతి అని, ఆంధ్రుల ఏకైక ప్రజా రాజధాని అమరావతే అని సిఎం చంద్రబాబు నాయుడు అన్నారు. ప్రపంచంలో ఉత్తమ రాజధానిగా అమరావతిని తీర్చిదిద్దుతామన్నారు. అమరావతికి చట్టబద్ధత కల్పిస్తూ పార్లమెంటు ఉభయ సభల్లో బిల్లుకు ఆమోదం పొందిన తరువాత గురువారం రాత్రి రాజధాని గ్రామాల్లో రైతులు సంబరాలు చేసుకున్నారు. ఈ సంబరాలకు సిఎం చంద్రబాబుతో సహా ఆయన సతీమణి భువనేశ్వరి, మంత్రులు పి.నారాయణ, అచ్చెన్నాయుడు, నాదెండ్ల మనోహర్, అధికారులు, రాజధాని రైతులు పాల్గొన్నారు.

## సర్పంచుల కాలము ముగియడంతో గ్రామ గ్రామపంచాయతీలకు స్పెషల్ ఆఫీసర్లు నియామకం



**గడివేముల పల్లె వెలుగు దినపత్రిక**

నంద్యాల జిల్లా గడివేముల మండలంలో ఉన్నటువంటి గ్రామ పంచాయితీ ల సర్పంచుల యొక్క పదవీ కాలము 02.04.2026 తో ముగిసినందున పంచాయతీలలో గ్రామ అభివృద్ధి పనులను పరిశీలించేందుకు మండల స్థాయి అధికారులను గౌరవ జిల్లా కలెక్టర్ రాజకుమారి గనియా గారి ఉత్తర్వుల ప్రకారము గ్రామపంచాయతీ స్పెషల్ ఆఫీసర్లుగా ఈ క్రింది ఈ క్రింది వారిని స్పెషల్ ఆఫీసర్లుగా నియమింపబడి ఉన్నారు డి .మహీధర్ రెడ్డి డిప్యూటీ తాసిల్దార్. గడివేముల, ఎల్కేతాండ పంచాయతీలకు, ఎం సి హెచ్. వాసుదేవ గుప్తా ఎంపీడీవో బిలకల గూడూరు, కరిమద్దెల, దుర్వేసి పంచాయతీలకు ..ఎమ్మార్వో ఎస్ వెంకటరమణ గని, మంచాలకట్ట, కే బొల్లవరం గ్రామపంచాయతీలకు జి ఎస్ డబ్ల్యూ ఎస్ డిప్యూటీ ఎంపీడీవో, వై. వీరశేఖర్ తిరుపాడు, పెసరవాయి గ్రామపంచాయతీలకు, వెటర్నరీ డాక్టర్ కే సాయి హరిణి బూజనూరు గ్రామపంచాయతీకి ,ఎంఈఓ పి సుబ్బరామిరెడ్డి చిందుకూరు గ్రామపంచాయతీకి, ఎంఈఓ 2 జే రాజేంద్రప్రసాద్ ఉండుట్ల గ్రామపంచాయతీకి ,వెటర్నరీ డాక్టర్ బి మల్లీశ్వరి కోరాటమద్ది గ్రామపంచాయతీకి, వెటర్నరీ డాక్టర్ ఎం పావని గడిగరేవుల గ్రామపంచాయతీకి, అగ్రికల్చర్ ఆఫీసర్ జీకే పవన్ కుమార్ కోర్రపోలురు గ్రామపంచాయతీకి ,స్పెషల్ ఆఫీసర్లుగా నియమింపబడి ఉన్నది వీరురందరూ శుక్రవారం నుండినుండి పదవి బాధ్యతలు నిర్వహించుచున్నారని గడివేముల ఎంపీడీవో వాసుదేవ గుప్తా తెలియజేశారు.?

## సాంస్కృతిక మరియు ఆటల పోటీలను లాంచనంగా ప్రారంభించిన మండల విద్యాధికారులు

**జి.సోమశేఖర్ మరియు సి.టీ అబ్రహం.**

**పల్లె వెలుగు బేతంచెర్ల( ఏప్రిల్ 2):-**



బేతంచెర్ల పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, (పి.యం.శ్రీ) నందు నేడు సాంస్కృతిక మరియు క్రీడలను లాంఛనంగా ప్రారంభించడం జరిగింది. మండల విద్యాధికారులు జి.సోమశేఖర్ మరియు సి. టి. అబ్రహం రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించారు. వీరు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ సాంస్కృతిక, క్రీడా కార్యక్రమాల వలన మానసిక ఉల్లాసం, ఆరోగ్యం కలుగుతాయని, ప్రతి విద్యార్థి విద్యతో పాటు క్రీడలలో రాణించాలని అభిప్రాయ పడ్డారు. ఆరోగ్యకరమైన శరీరము ఆరోగ్యకరమైన ఆలోచనలకు పురిగొల్పుతాయని తెలియజేశారు.బేతంచర్ల విద్యార్థులు క్రీడలలో తమ ప్రతిభను చాటు కోవాలని సూచించారు. ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థులలో ఆటవిడుపుతో పాటు ఆనందం, ఆరోగ్యం కలుగజేస్తాయి తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు పాఠశాల సిబ్బంది తమ సహాయ సహకారాలు అదించడం సంతోషదాయకం. క్రీడలను మండల విద్యాధికారులు జి.సోమశేఖర్ , సి. టి అబ్రహం విద్యార్థులతో పాటు ఆడి వారికి ప్రోత్సాహం కలిగించారు. క్రీడలలో భాగంగా వాలీబాల్ పోటీని వ్యాయామ ఉపాధ్యాయులు కమల్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుల విద్యార్థులు పాల్గొన్నారు.

## భోజనం లో పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీ

**బండిఆత్మకూరు పల్లె వెలుగు ఏప్రిల్ 2:**



బండిఆత్మకూరు మండల పరిధిలో ఉన్న భోజనం గ్రామంలో గురువారం రైతులకు పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు.తహసీల్దారు పద్మావతమ్మ గ్రామంలో రైతులతో కూడిన గ్రామ సభను నిర్వహించారు.మొత్తం 933 పాసు పుస్తకాలకు గాను 703 మంది రైతులకు పుస్తకాలను పంపిణీ చేశారు.180 పాసు పుస్తకాలు జాయింట్ ఎల్ పి ఏమ్ లో ఉన్నాయని వాటిని తొలగించిన తర్వాత ఇస్తామని,ఆరు డెత్ కేసులు ఉన్నాయని తహసీల్దార్ పేర్కొన్నారు.రీ సర్వే జరిగిన తర్వాత ఆన్ లైన్లో నమోదు చేసే సమయంలో పట్టా బదులుగా రైతువారి పట్టా అని తప్పుగా నమోదు అయిందని,వాటిని సరి చేసి మిగతా రైతులకు కూడా పాసు పుస్తకాలను అందజేస్తామని తహసీల్దారు పేర్కొన్నారు.సర్వీస్ ఇనామ్ భూములకు సంబంధించి కూడా కొన్ని సమస్యలు ఉన్నాయని వాటిని సవరించి మిగతా రైతులకు పాసు పుస్తకాలను అందజేస్తామని తహసీల్దార్ వివరించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ నరసింహులు,గ్రామ రెవిన్యూ కార్యదర్శులు మౌలాలి,నాగేశ్వరరావు,తిరుపాలు,గ్రామరైతులు పాల్గొన్నారు.

# బండి ఆత్మకూరు స్పెషల్ ఆఫీసర్ గా తహసిల్దార్ పద్మావతమ్మ

**బండి ఆత్మకూరు పల్లె వెలుగు ఏప్రిల్ 2:**



గ్రామపంచాయతీ సర్పంచుల పదవీకాలం గురువారం నాడు ముగిసింది. వీరి స్థానంలో పంచాయతీలలో అభివృద్ధి పనులను పర్యవేక్షించేందుకు పరిశీలించేందుకు మండల స్థాయిలోని అధికారులను స్పెషల్ ఆఫీసర్లుగా నియమిస్తూ జిల్లా కలెక్టర్ రాజకుమారి గనియ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. బండి ఆత్మకూరు మండలంలోని 20 గ్రామ పంచాయతీలకు స్పెషల్ ఆఫీసర్ల నియామకం జరిగింది. ఒక్కొక్క అధికారికి అదనంగా మరో రెండు పంచాయతీలకు కూడా వీరికి బాధ్యతలు అప్పగిస్తూ కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. బండి ఆత్మకూరు గ్రామపంచాయతీకి స్పెషల్ ఆఫీసర్ గా తాసిల్దార్ పద్మావతమ్మను నియమించారు. బండి ఆత్మకూర్ తో పాటు రామాపురం సంత జుటూరు గ్రామపంచాయతీలకు కూడా పద్మావతమ్మ స్పెషల్ ఆఫీసర్ గా వ్యవహరిస్తారు. ఎంపీడీవో గాయత్రి కడమల కాలువ, ఈర్నపాడు, సంత జుటూరు గ్రామపంచాయతీలకు స్పెషల్ ఆఫీసర్ గా నియమించారు. బండి ఆత్మకూరు పశువైద్యాధికారి అనూషకు ఎర్రగుంట్ల, ఏ కోడూరు గ్రామపంచాయతీలు, పార్నపల్లి పశువైద్యాధికారి జోష్ణ కు పార్నపల్లె, కాకనూరు, డిప్యూటీ ఎంపీడీవో అన్నం పురుషోత్తంకు లింగాపురం, చిన్నదేవలాపురం, నారాయణపురం గ్రామపంచాయతీలు, మరో డిప్యూటీ ఎంపీడీవో చంద్రమౌళికి వెంగళ్రెడ్డిపేట, గాలి చెన్నయ్యపాలెం, వ్యవసాయ అధికారి పవన్ కుమార్ కు పరమటూరు, భోజనం, పెద్దదేవలాపురం, మండల విద్యాశాఖ అధికారి యశోదకు సింగవరం, సోమయాజుల పల్లె, గ్రామ పంచాయతీలకు స్పెషల్ ఆఫీసర్ గా నియమిస్తూ కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఇకనుండి స్పెషల్ ఆఫీసర్ల పర్యవేక్షణలో పంచాయతీలలో అభివృద్ధి పనులు జరగనున్నాయి. ఐదు నెలలుగా అభివృద్ధి లేని పంచాయతీలు. బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న ఈర్నపాడు, కడమల కాలువ గ్రామపంచాయతీలలో ఐదు నెలలుగా అభివృద్ధి పనులు జరగడంలేదని రెండు గ్రామాల ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ రెండు గ్రామపంచాయతీలకు గతంలో కార్యదర్శులుగా పనిచేసినవారు పదోన్నతులు పొంది ఇతర గ్రామపంచాయతీలకు బదిలీ అయ్యారు. ఈ కారణంగా రెండు గ్రామ పంచాయతీలకు పక్క గ్రామాలలో పనిచేస్తున్న కార్యదర్శులను ఇన్చార్జులుగా నియమిస్తూ సంబంధిత అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. రెండు గ్రామాలలో జిల్లా అధికారులు నిర్దేశించిన మేరకు ఇంటి పన్ను, కొళాయి పనుల విషయంలోనే అధికారులు శ్రద్ధ వహించారు. గ్రామాభివృద్ధి విషయంలో అధికారులు పట్టించుకోలేదని గ్రామ ప్రజల నుండి ఆందోళన వ్యక్తం అవుతూ ఉంది. ఈ నేపథ్యంలో సర్పంచుల పదవీకాలం ముగియడంతో రెండు గ్రామాలకు స్పెషల్ ఆఫీసర్ గా ఎంపీడీవో ఎ గాయత్రిని నియమిస్తూ కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. రెండు గ్రామాలతో పాటు బి కోడూరు గ్రామానికి కూడా ఎంపీడీవో స్పెషల్ ఆఫీసర్ గా వ్యవహరించాల్సి ఉంది. ఈర్నపాడు కడమల కాలువ గ్రామాలు సమస్యాత్మక గ్రామాలు కావడంతో ఇక్కడ స్పెషలాఫీసర్ గా పని చేయాలంటే సాధ్యమైన విషయమే.

# మిమ్మల్ని బాగా చూసుకునే బాధ్యత నాది







**బీసీ బాలుర వసతి గృహాన్ని ఆకస్మిక తనిఖీ.**

**విద్యార్థుల సౌకర్యార్థం వసతి గృహానికి ఐదు ఫ్యాన్లను విరాళం. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కురుబ కురుమ కార్పొరేషన్ చైర్మన్ దేవేంద్రప్ప.**

**ఆదోని (పల్లె వెలుగు):**

ఈరోజు తెల్లవారుజామున ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కురుబ కురుమ కార్పొరేషన్ చైర్మన్ మాన్వి దేవేంద్రప్ప కర్నూలు జిల్లా ఆదోని మండలం పెద్ద హరివాణం బీసీ బాలుర వసతి గృహానికి ఆకస్మికంగా వెళ్లడం జరిగింది. అక్కడ పరిస్థితులను విద్యార్థులతో అడిగి తెలుసుకున్నారు. కొన్ని సమస్యలు పిల్లలు చెప్పడంతో సీరియస్గా యాక్షన్ తీసుకున్నారు. పోయిన గత ప్రభుత్వం12 మరుగుదొడ్లను నిర్మించింది కానీ పైపులైను వెయ్యలేదు మరుగు దొడ్లకు గుంతలు కూడా లేవు అంతా మధ్యలో వదిలేసి వెళ్లిపోయినరు పిల్లలు ఎంత ఇబ్బంది పడుతున్నారో చూసి చాలా బాధ పడ్డారు అంతేకాదు వేసవికాలం రావడంతో ప్రజలలో లో ఫ్యాన్స్ లేవు పిల్లలు ఎలా పడుకుంటాను నువ్వు ఏమీ మెయింటెన్ చేస్తున్నావు అని అడిగారు అంతేకాదు రోజు కోడిగుడ్డు కూడా పిల్లలకు సరిగ్గా ఇవ్వడం లేదని చెప్పడం వల్ల కురుబ కార్పొరేషన్ చైర్మన్ సీరియస్ యాక్షన్ తీసుకుని కర్నూలు బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ కి ఫోన్ చేసి జరిగిన విషయం చెప్పడం జరిగింది. అంతేకాదు ఈ బి సి హాస్టల్ కి తన సొంత ఖర్చుతో తరఫున 5 ఫ్యాన్లు స్పాట్గా తెప్పించి వేస్తానని అన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విద్యాశాఖ మంత్రి గౌరవనీయులు లోకేష్ బాబు విద్యారంగాన్ని ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు.అలాగే పేద ప్రజలు పిల్లలు హాస్టల్లో చదువుకుంటున్నారు అలాంటి పిల్లలకు ఎలాంటి కొరతా లేకుండా చూసుకోవాల్సిన బాధ్యత మీ పైన ఉంది ప్రభుత్వం అన్ని రకాలుగా విద్యార్థులను ఆదుకుంటుంది మీరు ఉద్యోగాన్ని నిర్లక్ష్యం చేస్తే లోకేష్ బాబు దృష్టికి తీసుకెళ్లవలసి వస్తుంది అని చెప్పినారు విద్యార్థులకు మీకు ఏ సమస్య వచ్చినా నాకు ఫోన్ చేసి చెప్పండి మిమ్మల్ని బాగా చూసుకునే బాధ్యత నేను తీసుకుంటున్నాను అని విద్యార్థులకు భరోసానం కల్పించారు.

# టి డి జనార్ధన్ జన్మదిన వేడుకలు





**నూర్ అహ్మద్ ఆధ్వర్యంలో జీవన్ జ్యోతి ఆశ్రమంలో అనాధలకు పండ్లు పంపిణీ.**

**ఆదోని (పల్లె వెలుగు):**

ఈరోజు ఉర్దూ అకాడమీ చైర్మన్ మరియు మైనారిటీ హక్కుల పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు ఫారుఖ్ షబ్లీ ఆదేశాల మేరకు సంస్థ రాష్ట్ర కార్యదర్శి నూర్ అహ్మద్ ఆధ్వర్యంలో ఘనంగా టిడిపి పొలిటికల్ సెక్రటరీ, మాజీ ఎమ్మెల్సీ టిడి జనార్దన్ జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఆదోని పట్టణంలోని ప్రధాన కూడళ్లలో ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. జీవన జ్యోతి అనాథ ఆశ్రమంలో వృద్ధులకు పండ్లు అందజేశారు. టిడి జనార్దన్ ఆయురారోగ్యాలతో జీవించాలని,రాబోయే రోజుల్లో ఆయన మరిన్ని ఉన్నత పదవులు అందుకోవాలని ప్రార్థించారు. కార్యక్రమంలో నాయకులు షకీల్, సద్దాం హుసేన్,(రెహమానియా మసీదు కమిటీ సభ్యులు అబ్దుల్ సుభాన్, ఇమ్రాన్, ఇలియాస్, తన్వీర్, మెహబూబ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ సర్వజన వైద్యశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి






**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**

నంద్యాల పట్టణంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో అందిస్తున్న వైద్య సేవలను జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని అత్యవసర విభాగంతో పాటు ఇన్‌పేషెంట్, ఔట్‌పేషెంట్ (ఓపీ), రిజిస్ట్రేషన్ బ్లాక్, మెడికల్ ఎమర్జెన్సీ వార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులతో కలెక్టర్ నేరుగా మాట్లాడి, వారికి అందుతున్న వైద్య సేవలపై వివరాలు తెలుసుకున్నారు. రోగులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా నాణ్యమైన వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత వైద్యులు, సిబ్బందిని ఆదేశించారు. ఆసుపత్రిలో శుభ్రత, సమయపాలన, సేవల నాణ్యత విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని కలెక్టర్ స్పష్టం చేసారు. ప్రజలకు మెరుగైన వైద్య సౌకర్యాలు అందించడం ప్రతి వైద్యుడి బాధ్యత అని సూచించారు. అలాగే, రోగుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని సేవలను మరింత మెరుగుపరచాలని, అత్యవసర సేవలు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉండేలా చూడాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు.

# ఉపాధ్యాయులు సమస్యలు పరిష్కరించాలి

**బహుజన టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కు వినతిపత్రం.**

**ఆదోని (పల్లె వెలుగు):**

బహుజన టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు ఉపాధ్యాయులు పెండింగ్ సమస్యలు పరిష్కరించాలని పిలుపు నిచ్చిన నేపథ్యంలో రాత్రి జరిగిన ఒక ఫంక్షన్ కు హాజరైన ఆదోని శాసనసభ్యులు డాక్టర్ పీవీ పార్థసారథి బహుజన టీచర్స్ అసోసియేషన్ కర్నూలు జిల్లా అధ్యక్షులు భాస్కర్ మరియు ఉపాధ్యాయులు సమస్యలతో కూడిన వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా భాస్కర్ మాట్లాడుతూ ఈ ప్రభుత్వం అధికారం లోకి వచ్చి 2సంవత్సరాలు అవుతున్న ఇంత వరకు మా సమస్య లు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉన్నట్లు ఉన్నాయన్నారు కూటమి మానిఫెస్టోలో ఉంచిన హామీలు ఇంతవరకు నెరవేర్చలేదు మీరు మా సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి మాకు రావాల్సిన 30 శాతం ఐ ఆర్ ప్రకటించి పి ఆర్ సి కమిటీ ని నియమించాలని, మాట్లాడుతూ అధికారం లోకి రాకముందు ఇచ్చిన హామీలు అమలు చేయాలన్నారు పెండింగ్ లో ఉన్న 4 డి ఎ లు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు 2010 కంటే ముందు నియామకం అయిన ఉపాధ్యాయులకు టెట్ నుంచి మినహాయించా లన్నారు పెండింగ్ పెన్షన్ బకాయిలు చెల్లింపులు కొరకు కార్యాచరణ ప్రకటించాలన్నారు లేని పక్షంలో పెద్దఎత్తున బహుజన టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో ఉద్యమం తీవ్రతరం చేస్తామని వారు అన్నారు ఇప్పటికైనా పాలకులు మేల్కొని ఉపాధ్యాయులు సమస్యలు మీద దృష్టి సారించి పరిష్కరించాలని హితవు పలికారు ఎమ్మెల్యే స్పందిస్తూ ఈ కూటమి ప్రభుత్వం మీ సమస్యల పట్ల సానుకూలంగా ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని చెప్పడం జరిగింది. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు, రాము,రామన్న,సుధాకర్, రమేష్,నరసింహులు, నరసింహారాజు తదితరులు పాల్గొన్నారు.



# దళిత క్రైస్తవులకు 'ఎస్సీ' హోదా ఇవ్వాల్సిందే.. లేదంటే ఉద్యమం తప్పదు



**కర్నూలు కలెక్టరేట్ ఎదుట బీఎస్పీ భారీ ధర్నా**

**పెద్దపేట ఘటనలో 42 మందిపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలి: మంచాల లక్ష్మీనారాయణ**

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**

దళిత క్రైస్తవులకు రాజ్యాంగబద్ధంగా దక్కాల్సిన ఎస్సీ హోదాను వెంటనే పునరుద్ధరించాలని, వారిపై జరుగుతున్న అణచివేతను ఆపాలని డిమాండ్ చేస్తూ బహుజన సమాజ్ పార్టీ కర్నూలు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గురువారం కలెక్టరేట్ వద్ద భారీ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా బీఎస్పీ రాష్ట్ర నాయకులు మంచాల లక్ష్మీనారాయణ, జిల్లా ఇంచార్జ్ గాడి అరుణ్ కుమార్, జిల్లా అధ్యక్షులు గుదిపి సామేలు పాల్గొని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఖరిపై నిప్పులు చెరిగారు.మతం మారినా మారని వివక్ష చట్ట సవరణ చేయాలి(ధర్నాను ఉద్దేశించి నాయకులు మాట్లాడుతూ.. 1950 షెడ్యూల్డ్ క్యాస్ట్ ఆర్డర్ కారణంగా క్రైస్తవ మతంలోకి మారిన దళితులకు ఎస్సీ హోదా నిరాకరించడం రాజ్యాంగ విరుద్ధమని మండిపడ్డారు. మతం మారినంత మాత్రాన దళితులపై సమాజంలో జరుగుతున్న సామాజిక వివక్ష ఏమాత్రం మారడం లేదని, ఇదే విషయాన్ని రంగనాథ మిశ్రా కమిషన్ కూడా స్పష్టం చేసిందని గుర్తుచేశారు. దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించేలా కేంద్రం వెంటనే చట్ట సవరణ చేయాలని, రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపాలని డిమాండ్ చేశారు.పెద్దపేట ఘటనలో దళితులపై అక్రమ కేసులా? పశ్చిమగోదావరి జిల్లా ఆకివీడు మండలం పెద్దపేటలో జరిగిన ఘటనను బీఎస్పీ తీవ్రంగా ఖండించింది. స్పీకర్ రఘురామకృష్ణం రాజు బొంతలమ్మ దేవాలయ సందర్శన సందర్భంగా జరిగిన వివాదంలో.. బాధితులైన దళిత క్రైస్తవులపైనే 42 అక్రమ కేసులు బనాయించడం అన్యాయమని నాయకులు ధ్వజమెత్తారు. డిమాండ్: వెంటనే ఆ 42 మందిపై ఉన్న అక్రమ కేసులను ఎత్తివేయాలని, వివాదానికి కారణమైన అసలు వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కలెక్టర్‌కు వినతిపత్రం అందజేత ధర్నా అనంతరం పార్టీ నాయకులు జిల్లా కలెక్టర్‌ను కలిసి మెమొరెండం సమర్పించారు. ప్రభుత్వం స్పందించి న్యాయం చేయకపోతే రాష్ట్రవ్యాప్తంగా భారీ ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సలహాదారు సుంకన్న, ప్రధాన కార్యదర్శి రామలింగయ్య, సిటీ కన్వీనర్ సాధిక్ భాష, నియోజకవర్గ అధ్యక్షులు ఆంధ్రి బంగారప్ప (ఎమ్మిగనూరు), భాష (ఆదోని), మధుకర్ (కర్నూలు), నాగన్న, హనుమన్న, వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ నాయకుల నోట అబద్ధాల యంత్రం

**పాలక్కాడ్ : పల్లె వెలుగు**

ప్రధానమంత్రి నరేంద్ర మోడీ బాటలోనే, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, ఇతర కాంగ్రెస్ నాయకులు కూడా ఒక 'అబద్ధాల యంత్రం'తో కేరళంలో పర్యటిస్తున్నారని భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) సీనియర్ నాయకులు బృందా కరత్ వ్యాఖ్యానించారు. పాలక్కాడ్ జిల్లాలో ఎల్‌డిఎఫ్ ఎన్నికల ప్రచార సభలను ప్రారంభిస్తూ ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు.(కేరళం ప్రజలతో కాంగ్రెస్ నిజాయితీగా మాట్లాడటం లేదని ఆమె ఆరోపించారు. మహిళలకు రూ.3,000 పింఛను ఇస్తామని చెబుతున్నారన్నారు. కర్నాటక, తెలంగాణలో వారిచ్చిన హామీల ఆమె అన్నారు. "వారు మహిళలకు నెలకు రూ.2,500 చొప్పున, రైతులకు ఏటా రూ.12,000 చొప్పున ఇస్తామని హామీ ఇచ్చారు. రెండేండ్లు గడిచినా, ఒక్క పైసా కూడా లబ్దిదారులకు చేరలేదు" అని ఆమె వెల్లడించారు.



# సివిల్ సప్లైయ్ హమాలీలను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలి

**రాష్ట్ర ప్రభుత్వం కూలి రేట్లు పెంచాలని సిఐటియు డిమాండ్**




**ఆదోని (పల్లె వెలుగు):**

ఈరోజు ఆదోని పట్టణంలోని ఎం ఎల్ సి గోడౌన్ దగ్గర సివిల్ సప్లైయ్ హమాలీలు సిఐటియు ఆధ్వర్యంలోధర్నా నిర్వహించడం జరిగింది. ఈ ధర్నా ఉద్దేశించి సిఐటి పట్టణ అధ్యక్షులు పిఎస్ గోపాల్ బి తిప్పన్న, సివిల్ సప్లయ్ అమాలి మేస్త్రీలు మల్లికార్జున నారాయణ వీరు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కూలి రేట్లు వెంటనే పెంచాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. అలాగే హమాలీలందరికీ గతంలో మాదిరిగా వ్యక్తిగత అకౌంట్లోకి కూలీలు జమ చేయాలని అన్నారు. ఈఎస్ఐ -పిఎఫ్, బీమా సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. హమాలీలందరకు రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర చట్టం చేయాలని అన్నారు. అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం కార్మిక చట్టాల్లో మార్పు తీసుకురావడం జరిగిందని గతంలో ఉన్న చట్టాలను మార్పు చేసి కొత్తగా లేబర్ కోడ్స్ తీసుకురావడం వలన కార్మికులకు తీవ్ర నష్టం జరుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. 8 గంటల పని విధానాన్ని రద్దుచేసి 12 గంటల వరకు పని చేయించుకునే విధానాన్ని యజమానులకు పారిశ్రామికవేత్తలకు ఉపయోగపడుతుందని కార్మికులకు ఏమాత్రం ఉపయోగం లేదని అన్నారు. కావున పాత కార్మిక చట్టాలను అమలు చేసి, కూలి రేట్లు పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై హమాలీలు అరుణ్ వీరేష్ నరసింహ ప్రకాష్ ధర్మ లక్ష్మీనారాయణ మహాదేవ్.బాలు రామాంజనేయులు కే వీరేష్ ఈరప్ప అంజినప్ప బీమా తదితరులు పాల్గొన్నారు.

# అమరావతిపై జగన్ 'కుట్రలు' ఇక సాగవు.. ఆ రాక్షస పాలనకు కాలం చెల్లింది

**విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ చైర్‌పర్సన్ కమ్మరి పార్వతమ్మ నిప్పులు**




**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**

ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి చరిత్రలో ఈరోజు ఒక సువర్ణాధ్యాయమని, దుష్టశక్తుల నుంచి రాజధానికి విముక్తి లభించిన శుభదినమని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంక్షేమ మరియు అభివృద్ధి కార్పొరేషన్ చైర్‌పర్సన్ కమ్మరి పార్వతమ్మ హర్షం వ్యక్తం చేశారు. పార్లమెంటులో అమరావతి చట్టబద్ధత బిల్లుకు సహకరించిన ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర మంత్రి అమిత్ షాకు ఆమె హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ప్రపంచం మెచ్చే నగరంగా అమరావతి! ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దార్శనికతతో, సీమాంధ్రుల కలల రాజధాని అమరావతి త్వరలోనే ప్రపంచం మెచ్చే అద్భుత నగరంగా ఆవిష్కృతం కాబోతోందని పార్వతమ్మ ధీమా వ్యక్తం చేశారు. అమరావతి కోసం, అక్కడి రైతుల కోసం అలుపెరగని పోరాటం చేసిన మంత్రి నారా లోకేష్‌కు, కూటమి ఐక్యతకు వెన్నెముకగా నిలిచిన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌కు ఆమె ధన్యవాదాలు తెలిపారు. జగన్ ఎన్ని జన్మలెత్తినా అమరావతిని తాకలేరు..వైసీపీ అధినేత జగన్మోహన్ రెడ్డిపై ఆమె తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు: అమరావతిని తాకలేరు: జగన్ ఎన్ని జన్మలెత్తినా ఇకపై అమరావతిని టచ్ చేయలేరని, ఆయన తలకిందులుగా తపస్సు చేసినా రాజధానిని కదపలేరని హెచ్చరించారు. ప్లాన్-బి కుట్రలు: నిన్నటి వరకు మూడు ముక్కలాట ఆడిన జగన్, ఇప్పుడు 'ప్లాన్-బి' పేరుతో కొత్త నాటకాలకు తెరలేపుతున్నారని, రాష్ట్ర రాజధానికి పేరు మార్చాలనే పిచ్చి సలహాలు ఇవ్వడం ఆయన విజ్ఞతకే వదిలేస్తున్నామన్నారు. ద్వంద్వ నీతి: అమరావతి విషయంలో జగన్ ఒక మాట, సజ్జల రామకృష్ణారెడ్డి మరో మాట మాట్లాడుతున్నారని.. వీరిద్దరి మధ్య అసలు పొంతనే లేదని ఎద్దేవా చేశారు. "తన స్వార్థం కోసం కన్న తల్లిని, పుట్టిన గడ్డను మోసం చేయడం జగన్‌కు వెన్నతో పెట్టిన విద్య. వైసీపీ అనేది పిచ్చోళ్ల పార్టీ, రాక్షసుల గుంపు. వారికి కేవలం దోచుకోవడం, దాచుకోవడమే తెలుసు తప్ప పాలన చేతకాదు."

కమ్మరి పార్వతమ్మ వైసీపీకి యువత భవిష్యత్తు పట్టదు! పార్లమెంటులో అమరావతి బిల్లుకు మద్దతు ఇవ్వకుండా వాకౌట్ చేయడం ద్వారా వైసీపీ రాష్ట్ర ద్రోహిగా మారిందని పార్వతమ్మ మండిపడ్డారు. రాష్ట్ర యువత భవిష్యత్తు గురించి వైసీపీకి ఏమాత్రం ఆలోచన లేదని, మరోసారి జగన్‌ను నమ్మే స్థితిలో ప్రజలు లేరని ఆమె స్పష్టం చేశారు. అమరావతి మహిళలు, రైతుల త్యాగాలు వృథా కాలేదని, ధర్మమే గెలిచిందని ఆమె పేర్కొన్నారు.

## మహానంది మండలంలో ముగిసిన పదో తరగతి పరీక్షలు





**మహానంది, పల్లె వెలుగు**

మహానంది మండలంలోని తిమ్మాపురం, గాజులపల్లె క్రీస్తు జ్యోతి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో పదో తరగతి పరీక్షలు పకడ్బందీ ఏర్పాట్ల నడుమ ముగిశాయి. గురువారం చివరి పరీక్ష రాసి కేంద్రాల నుంచి బయటకు వచ్చిన విద్యార్థులు ఆనందంతో సందడి చేశారు. పరీక్షలు పూర్తి కావడంతో విహారయాత్రలకు సిద్ధమని పలువురు విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు. పరీక్ష కేంద్రాల వద్ద అవాంఛనీయ ఘటనలు జరగకుండా మహానంది ఎస్ఐ ఎన్. రామ్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు. దీంతో పరీక్షల ప్రక్రియ ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా పూర్తయింది.

## అపరిచితులతో అప్రమత్తంగా ఉండాలి: శక్తి టీం

**విద్యార్థులకు 'గుడ్ టచ్ - బ్యాడ్ టచ్'పై అవగాహన**



**మహానంది, పల్లె వెలుగు**

మహానంది మండలం గాజులపల్లె గ్రామంలోని మండల పరిషత్ ఆదర్శ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్‌పై అవగాహన కల్పించారు. గురువారం నంద్యాల శక్తి టీం సభ్యులు డీఎన్ ప్రసాద్, వెంకటేశ్వర్లు, మహమ్మద్ రఫీ, విద్యార్థులతో మాట్లాడారు. అపరిచితుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, బయట వ్యక్తులతో ఎలా ప్రవర్తించాలో వివరించారు. ఎవరి వద్ద తిను బండరాలు తీసుకోవద్దన్నారు. చిన్నారుల పట్ల ఎవరైనా అసభ్యంగా ప్రవర్తించినట్లయితే వెంటనే ఉపాధ్యాయులకు, తల్లికి గాని, దగ్గర్లోని పోలీస్ స్టేషన్ వద్ద గాని ఫిర్యాదు చేయాలని సూచించారు.విద్యార్థులు తమ రక్షణ కోసం తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## డిజేబుల్డ్ రైట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఏపీ ఆధ్వర్యంలో మురహరిరావుకు ఘనముగా సన్మానం

**పల్లె వెలుగు నంద్యాల రూరల్.**



జిల్లా దివ్యాంగుల ఉద్యోగస్తుల సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు ఎం మురహరి రావు డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి ఐ యు సబ్ డివిజన్ ఆత్మకూరు మరియు నంద్యాల జిల్లా పదవి విరమణ సందర్భంగా రైతు నగరంలో ఉన్న గురుదత్త ఫంక్షన్ హాల్ నందు డిజేబుల్డ్ రైట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఏపీ ఆధ్వర్యంలో మురహరి రావు ని దుశ్యాలువా బొకేలతో సన్మానించడం జరిగినది. విధి నిర్వహణలో సౌమ్యులు ,అజాతశత్రువు ని గర్వి మురహరి రావు చేసిన సేవలు మరియు దివ్యాంగుల సమాజానికి తమ వంతు సహకారం అందించిన సేవలకు నాయకులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో డిజేబుల్ రైట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ మరియు డిజేబుల్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు అధ్యక్షులు డిపి.మస్తాన్ వలి,కిరణ్ కుమార్, జహీరుద్దీన్, చంద్రశేఖర్, హనీఫ్ , బాల తిమ్మప్ప, దివాకర్, వికలాంగుల ఆదరణ సేవా సమితి అధ్యక్షులు మరియదాసు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా గౌరు - నల్లమిల్లి వారసుల వివాహం: వధూవరులను ఆశీర్వదించిన సీఎం చంద్రబాబు





**నంద్యాల, తూర్పుగోదావరి జిల్లాల రాజకీయ ప్రముఖుల కలయిక**

**తరలివచ్చిన మంత్రులు, ఎమ్మెల్యేలు మరియు భారీ సంఖ్యలో అభిమానులు**

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**

రాష్ట్ర రాజకీయాల్లో కీలక నేతలైన పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి, నల్లమిల్లి రామకృష్ణారెడ్డి కుటుంబాల మధ్య బంధం బలపడింది. నంద్యాల జిల్లా టీడీపీ అధ్యక్షురాలు, పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి – గౌరు వెంకట్ రెడ్డి కుమారుడు (వరుడు), అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి కుమార్తె (వధువు) వివాహ వేడుక అత్యంత వైభవంగా జరిగింది. ఈ వివాహ వేడుకకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. నూతన వధూవరులకు సీఎం ఆశీస్సులు వివాహ వేడుకకు చేరుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నూతన వధూవరులను ఆశీర్వదించి, వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఇరు కుటుంబ సభ్యులతో కొద్దిసేపు ముచ్చటించిన సీఎం, వివాహ ఏర్పాట్లను అడిగి తెలుసుకున్నారు. సీఎంతో పాటు పలువురు రాష్ట్ర కేబినెట్ మంత్రులు కూడా హాజరై నూతన దంపతులను దీవించారు. రాజకీయ కోలాహలం రెండు జిల్లాలకు చెందిన అగ్రశ్రేణి నాయకులు ఒకే వేదికపైకి రావడంతో కళ్యాణ మండపం రాజకీయ కోలాహలంగా మారింది. హాజరైన ప్రముఖులు: రాష్ట్ర మంత్రులు, పార్లమెంట్ సభ్యులు, కూటమికి చెందిన పలువురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు మరియు ముఖ్య నేతలు ఈ వేడుకలో పాల్గొన్నారు. అభిమానుల సందడి: గౌరు మరియు నల్లమిల్లి కుటుంబాలకు ఉన్న ప్రజాధారణతో ఉమ్మడి కర్నూలు, తూర్పుగోదావరి జిల్లాల నుండి భారీ సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు తరలివచ్చి వధూవరులకు శు భాకాంక్షలు తెలిపారు. రాయలసీమ, కోస్తా ప్రాంతాలకు చెందిన ఇద్దరు బలమైన నేతల కుటుంబాలు వివాహ బంధంతో ఒకటి కావడంతో ఉభయ జిల్లాల రాజకీయ వర్గాల్లో ఈ వేడుక ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

## అంబరాన్నంటిన సంబరాలు ఘనంగా శ్రీ పోతలింగేశ్వర స్వామి రథోత్సవం









**హోళగుంద పల్లె వెలుగు ఏప్రిల్ 02**

శ్రీ పోతలింగేశ్వర స్వామి ఉత్సవాల్లో భాగంగా గురువారం రథోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల పరిధిలోని గజ్జహల్లి గ్రామంలోఆలయంలో మూలవిరాట్‌కు ఉదయాన్నే ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఉదయం 10:20 రథంపై ఉత్సవ విగ్రహాలు ఉంచి హోమాది కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం సాయంత్రం 5:30 గంటలకు రథోత్సవాన్ని ఘనంగా ప్రారంభించారు. భక్తులు రథాన్ని గ్రామపురి వీధుల గుండా తాళ్లతో లాగి మొక్కులు చెల్లించుకున్నారు. స్థానిక బసవన్న గుడి వరకు తీసుకెళ్లి, తిరిగి శ్రీ పోతలింగేశ్వర స్వామి దేవాలయానికి చేర్చారు. రథోత్సవం ముందు డోల్లులతో, కలశాలతో, భజనలతో పాటు వివిధ వేషధారణలో భక్తులు పాల్గొని ఆధ్యాత్మిక వాతావరణాన్ని సృష్టించారు. ఈ వేడుకలకు చుట్టుపక్కల గ్రామాల నుంచే కాకుండా కర్ణాటక రాష్ట్రం నుంచి కూడా భక్తులు భారీగా తరలివచ్చి స్వామివారి దర్శనం పొందారు. దర్శనానికి విచ్చేసిన భక్తులకు ఆలయ కమిటీ తగిన ఏర్పాట్లు చేసి సేవలు అందించింది.ఇక ఉత్సవాలలో భాగంగా రేపు (శుక్రవారం) లంక దహన కార్యక్రమం నిర్వహించనున్నట్లు స్థానికులు తెలిపారు. గ్రామమంతా పండుగ వాతావరణంలో కళకళలాడుతోంది.

## మధ్యాహ్న భోజన పథకంలో గుడ్ల కొరతపై మంత్రి ఫరూక్ సీరియస్



**వెంటనే స్పందించి గుడ్లు సరఫరా చేసిన అధికారులు.**

**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనారిటీ సంక్షేమ మంత్రి ఎన్ఎండి ఫరూక్ ఈరోజు నంద్యాల పట్టణంలోని ఎన్జీవోస్ కాలనీలో ఉన్న మున్సిపల్ హైస్కూల్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన విషయం అందరికీ తెలిసిందే . పాఠశాలలోని వసతులను, విద్యా బోధనను పరిశీలించిన మంత్రి ఫరూక్ మధ్యాహ్న భోజన పథకం అమలు తీరును క్షుణ్ణంగా తనిఖీ చేశారు. తనిఖీలో భాగంగా విద్యార్థులకు అందజేస్తున్న భోజనాన్ని పరిశీలించగా, మెనూ ప్రకారం ఉండాల్సిన గుడ్లు లేకపోవడాన్ని మంత్రి ఫరూక్ గమనించారు. దీనిపై ఆయన తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం విద్యార్థులకు పౌష్టికాహారం అందించడంలో నిర్లక్ష్యం వహించడం సరికాదని హెచ్చరించారు. వెంటనే మంత్రి ఫరూక్ సంబంధిత విద్యాశాఖ అధికారులతో ఫోన్ లో మాట్లాడి, గుడ్ల పంపిణీలో జరుగుతున్న లోపాలను ప్రశ్నించారు. మంత్రి ఫరూక్ ఆదేశాలతో అప్రమత్తమైన అధికారులు



గంటల వ్యవధిలోనే స్పందించి నంద్యాల డీఈవో జనార్దన్ రెడ్డి, ఎంఈఓ బ్రహ్మం నాయక్ పాఠశాలకు అవసరమైన గుడ్ల నిల్వలను సరఫరా చేశారు. ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పేద విద్యార్థులకు నాణ్యమైన చదువుతో పాటు పౌష్టికాహారం అందించడమే ప్రభుత్వ లక్ష్యం అని . మధ్యాహ్న భోజనం విషయంలో ఎటువంటి అలసత్వం వహించినా సహించేది లేదని. ప్రతి విద్యార్థికి మెనూ ప్రకారం పౌష్టికాహారం అందేలా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలి అని ఆదేశించారు.

# నంద్యాల మండలంలో ప్రత్యేక అధికారులు

పల్లె వెలుగు నంద్యాల రూరల్.

నంద్యాల మండలంలోని గ్రామ పంచాయతీలకు ప్రత్యేక అధికారులను నియమిస్తూ అధికారులు జాబితాను విడుదల చేశారు. గ్రామ స్థాయిలో పరిపాలనను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు ఈ నియామకాలు చేపట్టినట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. ప్రతి గ్రామ పంచాయతీకి సంబంధిత శాఖల అధికారులను ప్రత్యేక అధికారులుగా నియమించడం ద్వారా సేవల వేగం, పర్యవేక్షణ మెరుగుపడనుంది. పోలూరు గ్రామ పంచాయతీకి మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎస్. సుగుణశ్రీ, అయ్యలూరు గ్రామానికి తహసీల్దార్ (అర్బన్) పి. సత్య శ్రీనివాసులు, చాబోలు గ్రామానికి తహసీల్దార్ (రూరల్) ఎం.


అయ్యలూరు స్పెషల్ ఆఫీసర్ తాసిల్దార్ శ్రీనివాసులు

శ్రీవాణిని నియమించారు. బిల్లలాపురం గ్రామానికి డిప్యూటీ తహసీల్దార్ ఓ. రామ సంజీవరావు, మునగాల గ్రామానికి డిప్యూటీ తహసీల్దార్ పి. రామచంద్రరావు నియమితులయ్యారు.దకానాల, కొత్తపల్లి, రాయమల్పురం గ్రామాలకు డిప్యూటీ ఎంపిడిఓ పి. శివ నాగ జ్యోతి, భీమవరం గ్రామానికి డిప్యూటీ ఎంపిడిఓ (జీఎస్‌డబ్ల్యూఎస్) కె. ఆనందరావు బాధ్యతలు చేపట్టనున్నారు. బ్రహ్మణపల్లెకు మండల విద్యా అధికారి ఎస్. బ్రహ్మం, చాపిరేవుల గ్రామానికి వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ టి. విజయలక్ష్మి నియమితులయ్యారు. మిట్నాల గ్రామానికి మండల వ్యవసాయ అధికారి ఈ. ప్రసాదరావు, పెద్ద కొట్టాల గ్రామానికి వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ పి. శ్రీనివాసులు రెడ్డి, గుంతనాల గ్రామానికి హార్టికల్చర్ అధికారి బి. హరింద్రను నియమించారు. ఈ నియామకాలతో గ్రామ పంచాయతీల్లో పరిపాలన బలోపేతం కావడంతో పాటు ప్రజలకు ప్రభుత్వ సేవలు మరింత త్వరగా అందే అవకాశం ఉందని అధికారులు పేర్కొన్నారు.

# చారిత్రక ఘట్టం: అమరావతికి చట్టబద్ధతపై డోన్‌లో 'కూటమి' సంబరాలు





ఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకాశ్ రెడ్డి ఆదేశాలతో భారీ బైక్ ర్యాలీ

పల్లె వెలుగు -డోన్

ఆంధ్రుల దశాబ్దాల కల సాకారమైందని రాష్ట్ర రాజధానిగా అమరావతికి చట్టబద్ధత కల్పిస్తూ పార్లమెంట్ ఉభయ సభలు పునర్విభజన చట్ట సవరణ బిల్లును ఏకగ్రీవంగా ఆమోదించడంపై వాల్మీకి బోయ రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్ వలసల రామకృష్ణ, టిడిపి పట్టణ అధ్యక్షుడు రాఘవేంద్ర గౌడ్, శేష్ ఫణి గౌడ్, జనసేన నాయకుడు ఆలా మోహన్ హర్షం వ్యక్తం చేశారు. ఈ చారిత్రాత్మక విజయాన్ని పురస్కరించుకుని డోన్ పట్టణంలో కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో గురువారం భారీ ఎత్తున విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు.దహోరెత్తిన డోన్ వీధులు స్థానిక శాసనసభ్యులు శ్రీ కోట్ల జయసూర్యప్రకాశ్ రెడ్డి ఆదేశాల మేరకు కూటమి నాయకులు, కార్యకర్తలు పట్టణంలో భారీ బైక్ ర్యాలీ చేపట్టారు. వందలాది బైక్‌లతో కార్యకర్తలు జై ఆంధ్రప్రదేశ్, జై అమరావతి నినాదాలతో పట్టణ వీధులను హోరెత్తించారు. ఈ సందర్భంగా పాత బస్టాండ్ సర్కిల్ వద్ద పండుగ వాతావరణం నెలకొంది. బాణాసంచా మోత.. కేక్ కటింగ్ అనంతరం పాత బస్టాండ్ వద్ద కూటమి నాయకులు భారీ కేక్ కట్ చేసి ఒకరికొకరు మిఠాయిలు తినిపించుకున్నారు. పెద్ద ఎత్తున బాణాసంచా పేల్చి తమ ఆనందాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా కూటమి నాయకులు మాట్లాడుతూ.. "అమరావతిని ఆంధ్రుల ఏకైక రాజధానిగా గుర్తించడమే కాకుండా, పార్లమెంట్ సాక్షిగా చట్టబద్ధత కల్పించడం రాష్ట్ర చరిత్రలో ఒక సువర్ణ అధ్యాయం. దేశవ్యాప్తంగా అన్ని పార్టీలు ఈ నిర్ణయానికి మద్దతు తెలపడం శుభపరిణామం. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పట్టుదలకు, రాష్ట్ర ప్రజల ఆకాంక్షకు దక్కిన గౌరవం ఇది." ఈ నిర్ణయంతో ఆంధ్రప్రదేశ్ పునర్నిర్మాణం వేగవంతం అవుతుందని, డోన్ నియోజకవర్గంతో పాటు రాష్ట్రమంతటా అభివృద్ధి పథంలో దూసుకుపోతుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో దస్తగిరి టిడిపి జనసేన బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా యాపదిన్నె సర్పంచ్ వసంత రామిరెడ్డి పదవీ విరమణ మహోత్సవం





ముఖ్య అతిథిగా హాజరైన ఏపీ సీడ్స్ కార్పొరేషన్ చైర్మన్ ధర్మవరం మన్నె సుబ్బారెడ్డి

మహిళలకు కుట్టు మిషన్లు, రైతులకు స్ప్రేయర్ల పంపిణీ

పల్లె వెలుగు -డోన్

డోన్ మండలం యాపదిన్నె గ్రామ సర్పంచ్ వసంత రామిరెడ్డి పదవీ విరమణ కార్యక్రమం గురువారం గ్రామస్తుల మధ్య అత్యంత ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సీడ్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ధర్మవరం మన్నె సుబ్బారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.సేవా కార్యక్రమాలతో వీడ్కోలు సర్పంచ్ పదవీ విరమణను పురస్కరించుకుని గ్రామంలోని పేదలకు అండగా నిలిచేలా పలు సేవా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ మన్నె సుబ్బారెడ్డి చేతుల మీదుగా:(మహిళా సాధికారతకు తోడ్పాటునందించేలా పలువురు మహిళలకు కుట్టు మిషన్లను అందజేశారు. రైతులకు సాగు పనుల్లో ఉపయోగపడే స్ప్రేయర్ పంపు మిషన్లను పంపిణీ చేశారు. అతిథుల ప్రసంగం ఈ సందర్భంగా మన్నె సుబ్బారెడ్డి మాట్లాడుతూ, సర్పంచ్ వసంత రామిరెడ్డి తన పదవీ కాలంలో గ్రామాభివృద్ధికి ఎంతో కృషి చేశారని, పదవిలో ఉన్నా లేకున్నా ప్రజా సేవలో కొనసాగడం అభినందనీయమని కొనియాడారు. గ్రామంలోని ప్రతి గడపకూ సంక్షేమ ఫలాలు అందేలా రామిరెడ్డి పారదర్శకంగా పనిచేశారని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో రాఘవేంద్ర,ధర్మవరం మన్నె చిన్న నాగిరెడ్డి, సీనియర్ టీడీపీ నాయకులు చాటకొండ శ్రీనివాసులు, రాష్ట్ర ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి గంధం శ్రీనివాసులు, సీనియర్ నాయకులు గండికోట రామ సుబ్బయ్య, మధుసూధన్, అడ్వకేట్ మహేశ్వర రెడ్డి, ఉంగరాణిగుండ్ల రాముడు, ఉంగరాణిగుండ్ల మద్దయ్య, హనుమంతు రెడ్డి పాల్గొన్నారు.

# అమరావతికి చట్టబద్ధత: ప్యాపిలిలో టిడిపి శ్రేణుల సంబరాలు





పల్లె వెలుగు - ప్యాపిలి

రాష్ట్ర రాజధానిగా అమరావతికి చట్టబద్ధత కల్పిస్తూ పార్లమెంట్ ఉభయ సభల్లో బిల్లు ఆమోదం పొందడంపై ప్యాపిలి మండల తెలుగుదేశం పార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. డోన్ ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి ఆదేశాల మేరకు పట్టణంలో భారీ సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు ఎద్దులదొడ్డి ప్రభాకర్ రెడ్డి,టి. శ్రీనివాసులు,రాజా నారాయణమూర్తి, మెట్టుపల్లె సుదర్శన్, కొంగనపల్లి మధు, రామ్మోహన్ మాట్లాడుతూ.. అమరావతి రాజధానిగా స్థిరపడటం ఐదు కోట్ల ఆంధ్రుల విజయం అని కొనియాడారు. హోరెత్తిన బైక్ ర్యాలీ సాయంత్రం 5 గంటలకు స్థానిక టిడిపి కార్యాలయం నుండి కార్యకర్తలు భారీ బైక్ ర్యాలీని ప్రారంభించారు. పార్టీ జెండాలతో, అమరావతికి మద్దతుగా నినాదాలు చేస్తూ బస్టాండ్, కోట్ల సర్కిల్ మీదుగా అంబేద్కర్ సర్కిల్ వరకు ర్యాలీ సాగింది. జై అమరావతి నినాదాలతో ప్యాపిలి పురవీధులు మారుమోగాయి. బాణాసంచా సంబరాలు – కేక్ కటింగ్: అంబేద్కర్ సర్కిల్ వద్ద పార్టీ శ్రేణులు బాణాసంచా పేల్చి సందడి చేశారు. అనంతరం కేక్ కట్ చేసి, మిఠాయిలు పంపిణీ చేస్తూ ఆనందాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, పార్లమెంట్ సాక్షిగా అమరావతికి చట్టబద్ధత లభించడం చారిత్రాత్మక ఘట్టమని, కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి నాయకత్వంలో నియోజకవర్గ అభివృద్ధికి పునరంకితమవుతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాగేంద్ర, ప్రిన్సిపాల్ మధు, చల్లా వీర, ఎస్కే వలి, నారాయణ, కదిరిప్ప, కిట్టు, వెంకటేష్, రమేష్, దామోదర్, మద్దిలేటి, బర్మా శ్రీధర్, డిష్ శీను, ప్రతాఫ్, కోదండ, పుల్లయ్య, నాగేశ్వరరావు, చంద్ర తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# హమాలీల సమస్యలపై ధర్నా

పల్లె వెలుగు నంద్యాల రూరల్.



సివిల్ సప్లై హమాలీల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సీఐటీయూ ఆధ్వర్యంలో గురువారం తహసీల్దార్ కార్యాలయం ముందు హమాలీలు ధర్నా నిర్వహించారు. యూనియన్ కార్యదర్శి గోపాల్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు కేఎండీ గౌస్ మాట్లాడుతూ ప్రభుత్వం హమాలీల సమస్యలపై నిర్లక్ష్యం చూపుతోందని విమర్శించారు. రాష్ట్రవ్యాప్తంగా వేలాది మంది హమాలీలు పనిచేస్తున్నప్పటికీ వారికి ఈఎస్ఐ, పీఎఫ్ అమలు చేయడం లేదన్నారు. దీర్ఘకాలంగా పనిచేస్తున్న హమాలీలకు నిబంధనల ప్రకారం ఈఎస్ఐ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఫెషియల్ యాప్‌ను రద్దు చేసి, కూలీలను నేరుగా హమాలీల ఖాతాల్లో జమ చేయాలని కోరారు. అలాగే సివిల్ సప్లై గోదాములకు సొంత భవనాలు నిర్మించాలని, కూలీ రేట్లు పెంచాలని డిమాండ్ చేశారు. అనంతరం తహసీల్దార్ శ్రీనివాసులకు వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు లింగమయ్య, ఇజ్రాయెల్, దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన శ్రీ వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు



మహానంది, పల్లె వెలుగు

మహానంది మండలం గాజులపల్లె గ్రామంలోని శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు ముగిశాయి. నాలుగు రోజులుగా వివిధ పూజాది కార్యక్రమాలు చేపట్టగా చివరి రోజు గురువారం ప్రధాన అర్చకులు నరసింహ బృందంచే చక్రస్నానం, ధ్వజ అవరోహణం శ్రీ పుష్ప యాగం కార్యక్రమాలతో బ్రహ్మోత్సవాలు ముగిశాయి. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి, అమ్మవార్లను దర్శించుకున్నారు.

# గడపగడపకు సుజలధార

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.



గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలన్నదే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సంకల్పమని నంద్యాల జిల్లా బీజేపీ అధ్యక్షుడు అభిరుచి మధు పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 'జల్ జీవన్ మిషన్' పథకం ద్వారా జిల్లాలో ఇంటింటికీ స్వచ్ఛమైన తాగునీరు చేరుతోందని ఆయన తెలిపారు. జిల్లాలో ఇప్పటివరకు 1,41,064 గృహాలకు నూతన కుళాయి కనెక్షన్లు అందించినట్లు ఆయన వెల్లడించారు. గతంలో తాగునీటి కోసం మహిళలు, గ్రామస్తులు కిలోమీటర్ల దూరం నడవాల్సి వచ్చేదని, ఇప్పుడు ప్రతి ఇంటి గడప వద్దే శుద్ధమైన నీరు అందుబాటులోకి రావడం వల్ల ప్రజల జీవన ప్రమాణాలు గణనీయంగా మెరుగుపడ్డాయని ఆయన పేర్కొన్నారు. 'హర్ ఘర్ జల్' లక్ష్యంతో కేంద్రం భారీ నిధులు కేటాయించి, గ్రామీణ గృహాలకు రక్షిత తాగునీరు అందించడంలో కీలక ముందడుగు వేసిందన్నారు. జిల్లాలో వేగంగా పనులు పూర్తి చేస్తూ గడపగడపకూ సుజలధారను అందిస్తున్నామని తెలిపారు. నూతన కుళాయి వసతి పొందిన లక్షలాది కుటుంబాలు ఆనందం వ్యక్తం చేస్తున్నాయని, ముఖ్యంగా మహిళల కష్టాలు గణనీయంగా తగ్గాయని ఆయన అన్నారు. తాగునీటి లభ్యతతో ఆరోగ్య పరిరక్షణ కూడా మెరుగుపడుతోందని వివరించారు. జిల్లాలో మిగిలిన గృహాలకు కూడా త్వరలోనే ఈ సదుపాయం కల్పించేందుకు చర్యలు కొనసాగుతున్నాయని, ప్రతి పేదవాడి ఇంటికి స్వచ్ఛమైన నీరు అందే వరకు మోదీ ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తుందని అభిరుచి మధు స్పష్టం చేశారు.

# శనగ కొనుగోళ్ల పెంపుపై మంత్రి అచ్చెన్నాయుడు ప్రత్యేక చొరవ

**కొనుగోలు లక్ష్యం పెంచాలని కేంద్రానికి సీఎం లేఖ**

**రైతులు నష్టపోకుండా కేంద్రాన్ని కోరిన రాష్ట్ర ప్రభుత్వం.**

**గిట్టుబాటు ధర కల్పించేందుకు ప్రభుత్వ చర్యలు.**

పల్లె వెలుగు అమరావతి.



రాష్ట్రంలో శనగ ఉత్పత్తి భారీగా పెరగడంతో రైతులు ఇబ్బందులు పడకుండా ఉండేందుకు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ప్రత్యేక చొరవ చూపారు. ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం అనుమతించిన కొనుగోలు పరిమితి సరిపోదని గుర్తించిన మంత్రి, ఈ విషయాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లారు. మంత్రి అచ్చెన్నాయుడు సూచనల మేరకు ముఖ్యమంత్రి చంద్రబాబు కేంద్ర వ్యవసాయ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌కు లేఖ రాశారు. ఇప్పటికే రాష్ట్రంలో ఏపీ మార్క్‌ఫెడ్ ద్వారా 72 వేల మెట్రిక్ టన్నులు, నాఫెడ్ ద్వారా 12 వేల మెట్రిక్ టన్నుల శనగ కొనుగోలు చేశారు. మొత్తం 84 వేల మెట్రిక్ టన్నుల కొనుగోలు పూర్తవడంతో ప్రస్తుతం ఉన్న లక్ష్యం త్వరలోనే పూర్తయ్యే అవకాశం ఉంది.రాష్ట్ర వ్యవసాయ శాఖ తాజా అంచనాల ప్రకారం ఈ ఏడాది శనగ సాగు విస్తీర్ణం 3,88,413 హెక్టార్లకు పెరిగింది. ఉత్పత్తి కూడా 4,57,365 మెట్రిక్ టన్నులకు చేరే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. ప్రస్తుతం రాష్ట్రానికి 94,500 మెట్రిక్ టన్నుల శనగ కొనుగోలు లక్ష్యం మాత్రమే ఉన్నప్పటికీ, పెరిగిన ఉత్పత్తి దృష్ట్యా దానిని 4,57,365 మెట్రిక్ టన్నులకు పెంచాలని కేంద్రాన్ని కోరారు. ప్రస్తుతం మార్కెట్లో శనగ ధర కనీస మద్దతు ధర కంటే తక్కువగా ఉండటంతో రైతులు తమ మొత్తం ఉత్పత్తిని ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలకు తీసుకువస్తున్నారు. ఈ నేపథ్యంలో రైతులు నష్టపోకుండా ఉండేందుకు అదనపు కొనుగోళ్లు తప్పనిసరి అని మంత్రి అచ్చెన్నాయుడు భావించారు. రైతుల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని, పెరిగిన ఉత్పత్తికి అనుగుణంగా శనగ కొనుగోలు లక్ష్యాన్ని పెంచాలని కేంద్రాన్ని రాష్ట్ర ప్రభుత్వం కోరింది.

# అమరావతికి చట్టబద్ధత టిడిపి శ్రేణుల సంబరాలు

పల్లె వెలుగు దినపత్రిక గడివేముల



ఆంధ్ర రాష్ట్ర రాజధానిగా అమరావతికి చట్టబద్ధత కల్పిస్తూ పార్లమెంట్ ఉభయ సభల్లో బిల్లు ఆమోదం పొందడంపై గడివేముల మండలం టిడిపి కన్వీనర్ దిలీప్ కుమార్ రెడ్డిమండల తెలుగుదేశం పార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. పాణ్యం ఎమ్మెల్యే శ్రీమతి గౌరు చరిత రెడ్డి ఆదేశాల మేరకు బుజునూర్ గ్రామంలో సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు, కన్వీనర్ దిలీప్ కుమార్ రెడ్డి, పంట రామచంద్ర రెడ్డి, దుర్వేసి కృష్ణ యాదవ్, పంట వెంకటరామిరెడ్డి, మద్దిలేటి రెడ్డి. చంద్ర హాసిరెడ్డి,వీరు మాట్లాడుతూ అమరావతి రాజధానిగా స్థిరపడటం ఐదు కోట్ల ఆంధ్రుల విజయం అని కొనియాడారు. పార్టీ జెండాలతో, అమరావతికి మద్దతుగా నినాదాలు జై అమరావతి నినాదాలతో మారుమోగాయి.బాణాసంచా సంబరాలు – కేక్ కటింగ్ చేసి పార్టీ శ్రేణులు బాణాసంచా పేల్చి సందడి చేశారు. అనంతరం కేక్ కట్ చేసి, మిఠాయిలు పంపిణీ చేస్తూ ఆనందాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా పార్లమెంట్ సాక్షిగా అమరావతికి చట్టబద్ధత లభించడం చారిత్రాత్మక ఘట్టమని కొనియాడారు, ఈ కార్యక్రమంలో టిడిపి కార్యకర్తలు ఓబులేసు, ఎర్రన్న, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# హోళగుండలో అంబరాన్నంటిన హనుమాన్ జయంతి సంబరాలు: కాషాయమయమైన పురవీధులు









హోళగుంద పల్లె వెలుగు ఏప్రిల్ 02

మండల కేంద్రమైన హోళగుండలో హనుమాన్ జయంతి వేడుకలు అత్యంత వైభవంగా, భక్తిశ్రద్ధలతో జరిగాయి. ఈ పర్వదినాన్ని పురస్కరించుకుని గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. తెల్లవారుజాము నుంచే స్థానిక ఆంజనేయ స్వామి ఆలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారికి పంచామృతాభిషేకాలు, సింధూర అలంకరణ, ఆకుపూజలు శాస్త్రోక్తంగా జరిగాయి. భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. కాషాయ జెండాలతో మిన్నంటిన ఉత్సాహం: ఈ సందర్భంగా గ్రామంలో నిర్వహించిన శోభాయాత్ర కనులపండువగా సాగింది. యువకులు, భక్తులు వేలాదిగా తరలివచ్చి చేతుల్లో కాషాయ జెండాలు పట్టుకుని ఊరేగింపులో పాల్గొన్నారు. 'జై శ్రీరామ్', 'జై హనుమాన్' అంటూ చేసిన నామస్మరణలతో హోళగుండ పురవీధులు మారుమోగాయి. కాషాయ జెండాల రెపరెపలు, డోలు వాయిద్యాల నడుమ శోభాయాత్ర అత్యంత ఉత్సాహభరితంగా సాగింది. గ్రామంలోని ప్రధాన కూడళ్లన్నీ కాషాయ వర్ణంతో శోభిల్లి, పండుగ వాతావరణాన్ని తలపించాయి. పోలీసుల పటిష్ట బందోబస్తు: గతంలో జరిగిన కొన్ని సంఘటనలను దృష్టిలో ఉంచుకుని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ యంత్రాంగం అత్యంత అప్రమత్తంగా వ్యవహరించింది. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు గ్రామంలో భారీ పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేశారు. ఊరేగింపు సాగే మార్గాల్లో ముందస్తుగా నిఘా ఉంచి, ఎలాంటి ఘర్షణలకు తావులేకుండా శాంతిభద్రతలను పరిరక్షించారు.

# అమరావతికి చట్టబద్ధత: కల్లూరు మండల పరిషత్ కార్యాలయంలో ఘనంగా వేడుకలు







పల్లె వెలుగు కర్నూలు బ్యూరో

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాశ్వత రాజధానిగా అమరావతికి చట్టబద్ధత కల్పించిన సందర్భాన్ని పురస్కరించుకుని, రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు కల్లూరు మండల కేంద్రంలో సంబరాలు మిన్నంటాయి. గురువారం రాత్రి జిల్లా కలెక్టర్ వారి ఆదేశానుసారం స్థానిక మండల పరిషత్ కార్యాలయం (ఫ్రీణా రాటటఅషవ) వద్ద దీపోత్సవం మరియు కేక్ కటింగ్ కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఉత్సాహంగా సాగిన వేడుకలు: సరిగ్గా రాత్రి 7 గంటలకు ఎంపీడీఓ ఆధ్వర్యంలో కార్యాలయ ప్రాంగణాన్ని దీపాలతో అలంకరించారు. అనంతరం సిబ్బంది మధ్య కేక్ కట్ చేసి ఒకరికొకరు మిఠాయిలు తినిపించుకుంటూ సంతోషాన్ని పంచుకున్నారు. రాజధానిగా అమరావతి ఖరారు కావడం పట్ల కార్యాలయ సిబ్బంది మరియు స్థానిక నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ, రాష్ట్ర అభివృద్ధికి అమరావతి శాశ్వత రాజధానిగా నిలవడం ఒక చారిత్రాత్మక నిర్ణయమని, ప్రభుత్వ పిలుపు మేరకు ఈ వేడుకలను పండుగలా నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అధికారులు, కార్యాలయ సిబ్బంది మరియు ఇతర ముఖ్య నేతలు పాల్గొన్నారు.

# అమరావతి విజయోత్సం: మాధవి నగర్‌లో హోరెత్తిన టీడీపీ శ్రేణుల సంబరాలు





**-ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి ఆదేశాలతో పండుగలా వేడుకలు**

**-పటాకులు పేల్చి, మిఠాయిలు పంచి ఆనందం వ్యక్తం చేసిన నాయకులు**

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఏకైక శాశ్వత రాజధానిగా అమరావతికి లోక్‌సభలో చట్టబద్ధత కల్పిస్తూ బిల్లు ఆమోదం పొందిన చారిత్రాత్మక సందర్భాన్ని పురస్కరించుకుని, మాధవి నగర్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద సంబరాలు మిన్నంటాయి. పాణ్యం నియోజకవర్గ ఎమ్మెల్యే, టీడీపీ నంద్యాల జిల్లా అధ్యక్షురాలు గౌరు చరిత రెడ్డి ఆదేశాల మేరకు టీడీపీ నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చి ఉత్సవంలా నిర్వహించారు. బాణాసంచా హోరు.. కేక్ కటింగ్: అమరావతిని ప్రజా రాజధానిగా ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ నాయకులు భారీ ఎత్తున బాణాసంచా కాల్చారు. అనంతరం ముఖ్య నేతలు కేక్ కట్ చేసి, ఒకరికొకరు స్వీట్లు తినిపించుకుంటూ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా కార్యాలయ పరిసరాలు "జై అమరావతి.. జై జై అమరావతి" అనే నినాదాలతో మారుమోగాయి. అమరావతితోనే నవ్యాంధ్ర ప్రగతి: ఈ వేడుకల్లో మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ మరియు కల్లూరు అర్బన్ కన్వీనర్ పెరుగు పురుషోత్తం రెడ్డి మాట్లాడుతూ.. లోక్‌సభలో అమరావతికి చట్టబద్ధత లభించడం రాష్ట్ర ప్రజలందరి విజయమని కొనియాడారు. తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ యాదవ్ మాట్లాడుతూ, అమరావతి కోసం పోరాడిన ప్రతి కార్యకర్తకు ఇది గర్వకారణమని పేర్కొన్నారు. పాల్గొన్న ముఖ్య నేతలు: ఈ కార్యక్రమంలో ఏపీ డైరెక్టర్లు రామాంజనేయులు, గంజాయి నాగముని, రామ గిడ్డయ్య, పర్ల శేఖర్, ఓర్వకల్లు మండలం కన్వీనర్ బ్రాహ్మణ పల్లె నాగిరెడ్డి, పీయు మాదన్న, నెర్వాడ జాఫర్, మదేశ్, చిన్న బీచుపల్లి మరియు అధిక సంఖ్యలో తెలుగుదేశం పార్టీ శ్రేణులు, అభిమానులు పాల్గొన్నారు.

# "కర్నూలు జిల్లాను "సింగిల్ యూజ్ ప్లాస్టిక్" రహిత నగరంగా మారుద్దాం"



జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో

కర్నూలు జిల్లాను "సింగిల్ యూజ్ ప్లాస్టిక్" రహిత నగరంగా మారుద్దాం అని జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ తెలిపారు. గురువారం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిర్మూలన అంశం పై జాయింట్ కలెక్టర్ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో భాగంగా నగరంలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధాన్ని అత్యంత కఠినంగా అమలు చేయాలని జాయింట్ కలెక్టర్ మున్సిపల్ అధికారులను ఆదేశించారు. నగరంలో



ప్లాస్టిక్ నిషేధాన్ని పర్యవేక్షించడానికి మున్సిపల్ కమిషనర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఖూదీ స్థాయి టాస్క్ ఫోర్స్ కమిటీలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. నెలలో 2 సార్లు ఖచ్చితంగా అన్ని షాపులను తనిఖీ చేయడంతో పాటు, నిషేధిత ప్లాస్టిక్ అమ్మే వ్యాపారులపై దాడులు నిర్వహించి, ప్లాస్టిక్ వస్తువులను స్వాధీనం చేసుకోవడంతో పాటు భారీగా జరిమానాలు విధించాలని ఆదేశించారు. ప్లాస్టిక్ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని జాయింట్ కలెక్టర్ కోరారు. డప్పు కళాకారులు, సంగీత ప్రదర్శనలు, పబ్లిక్ అనౌన్స్మెంట్ల ద్వారా ప్లాస్టిక్ వల్ల కలిగే నష్టాల గురించి వివరించి ప్రజలను చైతన్యపరచాలన్నారు. స్వయం సహాయక బృందాల ద్వారా పర్యావరణ హితమైన సంచుల విక్రయ మేళాలను పెద్ద ఎత్తున నిర్వహించాలన్నారు. సమావేశంలో మున్సిపల్ కమిషనర్ విశ్వనాథ్, మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు..

# ముగిసిన సర్పంచుల పాలన నేటి నుంచి ప్రత్యేక అధికారుల చేతుల్లో కి పాలన

**మండలంలో ముసిన సర్పంచుల పదవీకాలం నేటి నుండి గ్రామాలలో ప్రత్యేకా ధికారుల పాలన ప్రారంభం ఎంపీడీవో తాసిల్దార్ లకు బాధ్యతలు**

సి బెళగల్ పల్లె వెలుగు ఏప్రిల్ 2

సి బెలగల్ మండలంలోని గ్రామపంచాయతీల ఐదేళ్ల పాలన కాలం గురువారం అధికారకంగా ముగిసింది 2021లో ఎన్నికైన సర్పంచులు వార్డు సభ్యుల పదవీకాలం గురువారం పూర్తి కావడంతో రాష్ట్ర ప్రభుత్వం పంచాయితీల నిర్వహణ కోసం కిలక నిర్ణయం తీసుకుంది కొత్తగా ఎన్నికల జరిగి పాలకవర్గాలు కొలువుదీరే వరకు గ్రామాలలో కుంటు పడకుండా ప్రత్యేక అధికారుల స్పెషల్



ఆఫీసర్స్ నియామకాన్ని కలెక్టర్ జారీ చేసినట్లు ఎంపీడీవో రాణమ్మ తెలిపారు దీంతో ఏప్రిల్ 3 శుక్రవారం ఉంచి గ్రామపంచాయతీల బాధ్యతలను ప్రత్యేక అధికారులు స్వీకరిస్తారు మండలంలోని గ్రామాలలో నిధులు విత్ డ్రా పారిశుధ్యం త్రాగునీటి సరఫరా వంటి అత్యవసర విధులను వీరే పర్యవేక్షిస్తారు బెలగల్ మండలంలోని గ్రామాలకు ప్రత్యేక అధికారులుగ గ్రామాలకు సంబంధించి బ్రాహ్మణ దొడ్డి మారం దొడ్డి గ్రామాలకు తాసిల్దారు వెంకటలక్ష్మి. యనగండ్ల గుండ్రేవుల కు ఎంపీడీవో రాణమ్మ.సంఘాల పలుకుదొడ్డిలకుడిప్యూటీ ఎంపీడీవో జి మహేశ్వరి. తిమ్మం దొడ్డి కమ్మదహాల్ చింతమాను పల్లెలకు వ్యవసాయాధికారిగా జి మల్లేష్ కుమార్. ఈర్లదిన్నె కొండాపురం ముడుమాలలకు యు వెంకట ప్రకాష్. సి బెళగల్ బురాన్ దొడ్డి గొల్లలదొడ్డులకు ఆర్డబ్ల్యూఎస్ ఏఈ ఎస్ గోనేనాయక్. కొత్తకోట కే సింగవరంలకు పి చంద్రశేఖర్ రెడ్డి. పోలకల్ కు రోనాల్డ్ రిచర్డ్ లను నియమించినట్లు ఎంపీడీవో రాణమ్మ ఒక ప్రకటనలో తెలిపారు.

# సానుకూల ప్రజాభిప్రాయం పెంపుదలపై ప్రత్యేక దృష్టి సారించండి






**ప్రాజెక్టు జలధార అమలుపై పటిష్ట ప్రణాళిక రూపొందించండి.**

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.

ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల అమలుపై సానుకూల ప్రజాభిప్రాయం పెంపుదలకు ప్రత్యేక దృష్టి సారించడంతో పాటు, 'ప్రాజెక్టు జలధార' అమలును సమర్థవంతంగా కొనసాగించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా గురువారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో ప్రజా సానుకూలత మరియు ప్రాజెక్టు జలధార అమలుపై అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో సానుకూల ప్రజాభిప్రాయం పెంపుదలపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోందని ఈ మేరకు ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల అమలులో ప్రజాసానుకులత పెంపుపై ప్రత్యేక చొరవ చూపాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా ఆరోగ్య శాఖలో సెకండరీ హెల్త్ సేవల పరంగా సున్నిపెంట మరియు పరిసర మండలాల్లో వైద్యుల కొరత కారణంగా ప్రజలకు సరైన సేవలు అందడంలో లోపాలు ఉన్నాయని పేర్కొన్నారు. ఈ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని సంబంధిత వైద్యాధికారులను ఆదేశించారు. బేతంచర్ల మండలంలో సరిపడా మరుగుదొడ్లు లేకపోవడం వల్ల ప్రజల నుండి మిశ్రమ స్పందన వస్తోందని పేర్కొంటూ, తగిన మౌలిక వసతులు కల్పించేందుకు వెంటనే చర్యలు తీసుకోవాలని సూచించారు.గ్యాస్ సరఫరాలో అక్రమ వసూళ్లపై కఠిన చర్యలు పౌర సరఫరాల విభాగానికి సంబంధించి బనగానపల్లె మరియు నంద్యాల పట్టణాల్లో గ్యాస్ సిలిండర్ల డెలివరీ సమయంలో నగదు వసూళ్లు జరగకుండా పర్యవేక్షణ పెంచాలని, అక్రమంగా డబ్బులు వసూలు చేసే డెలివరీ సిబ్బందిపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించి కఠిన చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్‌కు ఆదేశించారు. రిజిస్ట్రేషన్ శాఖలో కార్యాలయాల్లో తెలుగులో బోర్డులు ఏర్పాటు చేయాలని, సేవలు పొందేందుకు వచ్చే ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని సూచించారు. అలాగే ఔకు మరియు నందికొట్కూరు మండలాల్లో ప్రజా సంతృప్తి తక్కువగా ఉన్నందున ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రాజెక్ట్ జలధారా కింద వాగులు, చెరువులను పునరుద్ధరించండి. జిల్లాలో భూగర్భ జలాలపై అధిక ఆధారపడటం వల్ల నీటి మట్టాలు పడిపోతున్నాయని, ఈ సమస్యకు పరిష్కారంగా "ప్రాజెక్ట్ జలధారా" కింద వాగుల పునరుద్ధరణ, చెరువుల అభివృద్ధి, చెక్‌డ్యామ్‌లు, రీచార్జ్ నిర్మాణాల ద్వారా నీటిని నిల్వ చేసి భూగర్భ జలాలను పెంచే చర్యలు చేపట్టేందుకు ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని జలవనరులు, భూగర్భజల, డ్వామా అధికారులను కలెక్టర్ ఆదేశించారు. జి ఐ ఎస్ సాంకేతికతతో నీటి అధిక, కొరత ప్రాంతాలను గుర్తించి అనుసంధానం చేయాలన్నారు. ప్రజల భాగస్వామ్యంతో ఈ ప్రాజెక్ట్ అమలు చేసి, నీటి మట్టాలు పెరగడం, బోర్లు పునరుద్ధరించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

## ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అమరావతికి చట్టబద్ధత కల్పించిన కేంద్ర ప్రభుత్వం - బద్వేల్ చైర్మన్ సుప్రజ

బద్వేల్ ఏప్రిల్ 2 (పల్లె వెలుగు)




ఐదు కోట్ల ఆంధ్రుల ఆకాంక్ష అయిన రాజధాని అమరావతికి చట్టబద్ధత కల్పించే చారిత్రాత్మక బిల్లును లోక్‌సభ, రాజ్యసభల్లో ఆమోదింపజేసిన ప్రధాని నరేంద్ర మోదీ గారికి, హోంమంత్రి అమిత్ షా గారికి , సహకరించిన ఇరా బీజేపీ చీఫ్ మాధవ్ గారికి రాష్ట్ర ప్రజల తరపున ధన్యవాదాలు.తెలుగు ప్రజల శ్రేయస్సు కోసం శ్రీ నరేంద్ర మోడీ ప్రభుత్వం పనిచేస్తుందని , ఇప్పటికే తెలుగు ప్రజల అభిరుద్ది కోసం కేంద్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేసింది అని చెప్పారు.

## హోళగుంద శ్రీ సిద్ధేశ్వరాలయంలో అద్భుతం: శివలింగాన్ని తాకిన సూర్యకిరణాలు

హోళగుంద పల్లె వెలుగు ఏప్రిల్ 02



మండల కేంద్రమైన హోళగుండలోని పురాతన ప్రసిద్ధ శ్రీ సిద్ధేశ్వర స్వామి దేవాలయంలో అరుదైన ఆధ్యాత్మిక అద్భుతం చోటుచేసుకుంది. ఆలయ గర్భగుడిలోని స్వయంభూ శివలింగాన్ని సూర్య భగవానుడి కిరణాలు నేరుగా తాకాయి. ఈ అద్భుత దృశ్యాన్ని కళ్లారా వీక్షించిన భక్తులు భక్తిపారవశ్యంలో మునిగిపోయారు. ఆలయ నిర్మాణ నైపుణ్యం – శివ మహత్యం: సాధారణంగా ఏడాదిలో కొన్ని ప్రత్యేక రోజుల్లో మాత్రమే సూర్యుడు ఉదయించే సమయంలో లేదా అస్తమించే సమయంలో ఈ అద్భుతం జరుగుతుంది. కిరణాలు ఆలయ ముఖద్వారం గుండా ప్రవేశించి, నేరుగా గర్భగుడిలోని శివలింగంపై పడేలా ప్రాచీన కాలంలోనే ఈ ఆలయాన్ని అత్యంత అద్భుతమైన వాస్తు, శిల్పకళా నైపుణ్యంతో నిర్మించారు. ఈ క్రమంలో శివలింగంపై సూర్యకాంతి పడగానే గర్భగుడి అంతా ఒక వింతైన కాంతితో వెలిగిపోయింది. ఈ వార్త గ్రామంలో వ్యాపించడంతో స్థానిక భక్తులు పెద్ద ఎత్తున ఆలయానికి తరలివచ్చారు. శివలింగాన్ని తాకిన సూర్యకిరణాలను చూస్తూ భక్తులు 'ఓం నమః శివాయ' అంటూ భక్తితో స్మరించుకున్నారు. ఆలయ అర్చకులు ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు, హారతులు నిర్వహించారు. ఈ దృశ్యం చూసిన భక్తులు ఇది సాక్షాత్తూ ఆ పరమశివుడి మహత్యమేనని, తమ గ్రామానికి శుభ సూచకమని సంతోషం వ్యక్తం చేశారు.

## అమరావతికి చట్టబద్ధత: కల్లూరులో విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ చైర్‌పర్సన్ ఆధ్వర్యంలో మిన్నంటిన సంబరాలు

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాశ్వత ప్రజా రాజధానిగా అమరావతికి చట్టబద్ధత లభించిన శుభసందర్భాన్ని పురస్కరించుకుని, కల్లూరు మండల పరిషత్ కార్యాలయం వద్ద వేడుకలు అంబరాన్నంటాయి. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు, జిల్లా కలెక్టర్ మార్గదర్శకత్వంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంక్షేమ మరియు అభివృద్ధి కార్పొరేషన్ చైర్‌పర్సన్ కమ్మరి పార్వతమ్మ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. దీపాహారతులు.. బాణాసంచా హోరు: రాజధానిగా అమరావతికి చట్టబద్ధత రావడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ, రాత్రి 7 గంటలకు కార్యాలయ ప్రాంగణంలో దీపాలు వెలిగించి 'దీపాహారతులు' ఇచ్చారు. అనంతరం భారీ ఎత్తున బాణాసంచా కాల్చి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ పార్వతమ్మ కేక్ కట్ చేసి అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ముఖ్య నేతల హర్షం: ఈ కార్యక్రమంలో పాల్గొన్న క్లస్టర్ ఇంచార్జ్ జనార్ధన ఆచారి, 37వ వార్డు ఇన్చార్జి సుతారు రాఘవేంద్ర మాట్లాడుతూ.. అమరావతికి చట్టబద్ధత కల్పించడం ద్వారా రాష్ట్ర ప్రజల చిరకాల స్వప్నం నెరవేరిందని, ఇది అభివృద్ధికి శుభసూచకమని పేర్కొన్నారు. పాల్గొన్న ప్రముఖులు: ఈ విజయోత్సవంలో సీనియర్ నాయకులు ఇమ్మానియేల్, యూనిట్ ఇన్చార్జీలు ఖాదర్ వలీ, శివ, మరియు భూత్ ఇన్చార్జులు వెంకటేశు, బాలకృష్ణలతో తదితరులు పాల్గొన్నారు.

# దిశ పోలీస్ ఇన్స్పెక్టర్ గౌతమి మహిళల హక్కుల పై అవగాహన కార్యక్రమం



కొలిమిగుండ్ల విలేఖరి పల్లె వెలుగు న్యూస్ రిపోర్టర్ మహేష్ :-

కొలిమిగుండ్ల మండలంలోని బేలుము గ్రామంలో నంద్యాల జిల్లా దిశా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ గౌతమి మాట్లాడుతూ మహిళల భద్రత మరియు హక్కుల పరిరక్షణపై అవగాహన కల్పించే ఉద్దేశ్యం తో మహిళలతో ప్రత్యేక సమావేశం,నిర్వహించబడింది ఈ సమావేశంలో మహిళలకు సంబంధించిన చట్టాలు, బాల్య వివాహాల వలన కలిగే సమస్యలు, ముఖ్యంగా మహిళలపై జరిగే నేరాలు, వాటిపై తీసుకోవలసిన చట్టపరమైన చర్యలు, పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసే విధానం వంటి అంశాలపై వివరంగా తెలియజేయడం జరిగింది.అలాగే, అత్యవసర పరిస్థితుల్లో ఉపయోగపడే హెల్ప్‌లైన్ నంబర్లు మరియు ప్రభుత్వం అమలు చేస్తున్న మహిళా రక్షణ కార్యక్రమాల గురించి,అవగాహన,కల్పించారు. మహిళలు ధైర్యంగా ముందుకు వచ్చి తమ సమస్యలను,తెలియజేయాలని, పోలీస్ శాఖ ఎల్లప్పుడూ వారికి అండగా ఉంటుందని ఇన్స్పెక్టర్ గౌతమి తెలిపారు. ఈ కార్యక్రమంలో కొలిమిగుండ్ల పోలీస్ స్టేషన్ ఎస్ఐ నగిన, బెలుమ్ గ్రామ మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ కోన వెంకటేశ్వరుడి బ్రహ్మోత్సవం

సి బెళగల్ పల్లె వెలుగు ఏప్రిల్ 2



సి బెలగల్ మండలంలోని కిష్టదొడ్డి గ్రామం పరిధిలో వెలసిన శ్రీ కోన వెంకటేశ్వర స్వామి జాతర ఉత్సవాలలో భాగంగా గురువారం కోన వెంకటేశ్వరుడి ప్రభోత్సవం భక్తులు కనుల పండుగగా నిర్వహించారు గ్రామంలోని ఊర భావి నుండి తేరు గుడి వరకు అంగరంగ వైభవంగా భక్తులు నిర్వహించారు భక్తులు ప్రబోస్తవమును తిలకించడానికి చుట్టుపక్కల గ్రామాల నుంచి భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు ఉత్సవాలలో భాగంగా నేడు శు క్రవారం తెల్లవారుజామున శ్రీ కోన వెంకటేశ్వర స్వామి రథోత్సవం నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు నిర్వాహకులు తెలిపారు ఉత్సవాలలో భాగంగా భక్తుల అన్నదాన కార్యక్రమం నిర్వహించినట్లు ఆలయ ధర్మకర్తలు తెలిపారు.

# బైక్ ప్రమాదం: ఒకరికి తీవ్ర గాయాలు





పల్లె వెలుగు -ప్యాపిలి

మండల పరిధిలోని వెంగళాంపల్లి గ్రామ సమీపంలో గురువారం మధ్యాహ్నం జరిగిన ఒక రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి తీవ్రంగా గాయపడ్డారు. వివరాల్లోకి వెళ్తే ఓబులేష్ అనే వ్యక్తి తన బైక్‌పై వెళ్తుండగా, వెంగళాంపల్లి సమీపంలో అదుపు తప్పి బైక్ స్కిడ్ అవ్వడంతో కింద పడిపోయారు. ఈ ప్రమాదంలో ఆయనకు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే స్థానికులు గమనించి ఆయనను చికిత్స నిమిత్తం స్థానిక ఆసుపత్రికి తరలించారు. అయితే, బాధితుడి పరిస్థితి విషమంగా ఉండటం మెరుగైన వైద్యం అవసరం కావడంతో, ప్రాథమిక చికిత్స అనంతరం వైద్యులు ఆయనను కర్నూలు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి కి రిఫర్ చేశారు. బాధితుడు ప్యాపిలి మండలానికి చెందిన వ్యక్తిగా సమాచారం. ఈ ఘటనపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# ఆకివీడు ఘటనపై సిట్టింగ్ జడ్జితో విచారణ

ఆకివీడు, కాళ్ల : పల్లె వెలుగు ఏప్రిల్ 2

పశ్చిమగోదావరి జిల్లా ఆకివీడు మండలం పెదపేటలో జరిగిన సంఘటనపై సిట్టింగ్ జడ్జితో విచారణ చేపట్టాలని అఖిల భారత న్యాయవాదుల సంఘం డిమాండ్ చేసింది. పెదపేటలో గ్రామంలో పర్యటించి, బాధితుల నుంచి పలు వివరాలను సేకరించింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే, రాష్ట్ర ఆల్ ఇండియా లాయర్ల యూనియన్ గౌరవ అధ్యక్షులు దిగుపాటి రాజగోపాల్ పెద్దపేటలో జరిగిన సంఘటనను తెలుసుకునేందుకు రాష్ట్ర ఆల్ ఇండియా 57 మందిపై కక్షపూరితమన్నారు.

# అమరావతి ఆంధ్రప్రదేశ్ శాశ్వత రాజధాని







కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ ఆవరణలో ఘనంగా వేడుకలు. జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి.

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.

అమరావతికి శాశ్వత రాజధానిగా చట్టబద్ధత లభించడం రాష్ట్ర చరిత్రలో ఒక మహత్తర ఘట్టంగా నిలిచిందని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి పేర్కొన్నారు. గురువారం కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ ఆవరణలో జిల్లా యంత్రాంగం సమిష్టిగా పాల్గొని వేడుకలను ఘనంగా నిర్వహించింది. ఆవరణ ముందుభాగాన్ని ఆకర్షణీయంగా రంగవల్లికలతో, దీపాలతో అలంకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జ్యోతి వెలిగించి, కేక్ కట్ చేసి అధికారులు, సిబ్బందితో కలిసి ఉత్సాహభరితంగా వేడుకలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పునర్విభజన అనంతరం రాజధాని లేని పరిస్థితి రాష్ట్ర అభివృద్ధికి ఒక ప్రధాన లోటుగా నిలిచిందని, అయితే రాష్ట్ర ముఖ్యమంత్రి దూరదృష్టి, సంకల్పబలం, అలాగే ప్రజల సమగ్ర భాగస్వామ్యంతో అమరావతిని ఆంధ్రప్రదేశ్ నూతన రాజధానిగా అభివృద్ధి చేసే ప్రక్రియకు బలమైన పునాది ఏర్పడిందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు ఆనందోత్సాహాలతో వేడుకలు జరుపుకుంటున్నారన్నారు. గ్రామాల నుండి పట్టణాల వరకు, ప్రతి ఇంట్లో, ప్రతి వాడలో, అలాగే అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో ఉత్సాహభరిత వాతావరణం నెలకొందని కలెక్టర్ తెలిపారు. అమరావతి కేవలం రాజధాని నగరమే కాకుండా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర భవిష్యత్తుకు ప్రతీకగా నిలుస్తుందని తెలిపారు. అభివృద్ధి, పారదర్శక పాలన, ఆధునిక మౌలిక సదుపాయాల సమాహారంగా అమరావతి అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రజల ఆశయాలను నెరవేర్చే కేంద్రబిందువుగా అమరావతి నిలుస్తుందని అన్నారు. అలాగే ఈ చారిత్రాత్మక సందర్భాన్ని సాధ్యం చేసిన గౌరవ ముఖ్యమంత్రి కి మరియు రాష్ట్ర ప్రభుత్వానికి జిల్లా యంత్రాంగం తరఫున హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. ఈ ఘట్టంలో భాగస్వాములైనందుకు గర్వంగా భావిస్తున్నామని తెలిపారు. ఈ శుభ సందర్భాన్ని పురస్కరించుకొని నంద్యాల జిల్లా కలెక్టరేట్‌లో కూడా జిల్లా యంత్రాంగం సమిష్టిగా పాల్గొని వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది పాల్గొని రాష్ట్ర అభివృద్ధి దిశగా అమరావతి కీలక పాత్ర పోషిస్తుందనే నమ్మకాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ రాము నాయక్, జిల్లా వ్యవసాయ అధికారి వెంకటేశ్వర్లు, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా తీర్పుకు పార్లమెంటు పట్టాభిషేకం..

## అమరావతికి దక్కిన రాజ్యాంగ రక్షణ









నంద్యాల గడ్డపై వెల్లివిరుస్తున్న విజయ గీతిక - మన రాజధాని, మన అమరావతి.

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.

నంద్యాల ఆంధ్రప్రదేశ్ ప్రజల ఆత్మగౌరవాన్ని ప్రతిబింబించే అమరావతి రాజధానికి చట్టబద్ధత కల్పించే చారిత్రాత్మక నిర్ణయం నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు నంద్యాల నియోజకవర్గ టీడీపీ పార్టీ కార్యాలయంలో ఈ రోజు సాయంత్రం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ ఆధ్వర్యంలో కేక్ కటింగ్ నిర్వహించి అనంతరం పార్టీ కార్యాలయం నుంచి పద్మావతి ఆర్చి వరకు భారీ కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించడం జరిగింది. నా రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ నా రాజధాని అమరావతి అనే నినాదాలు పలికారు. ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ మాట్లాడుతూ గత 12 సంవత్సరాలుగా ఆంధ్రప్రదేశ్ ప్రజలు రాజధాని కోసం ఎదురుచూస్తూ, పోరాటం చేస్తూ వచ్చారని గుర్తుచేశారు. గత ప్రభుత్వంలో జగన్ మోహన్ రెడ్డి మూడు రాజధానుల పేరుతో రాష్ట్రాన్ని మూడు ముక్కలుగా విభజించే ప్రయత్నం చేసి, ఆంధ్రప్రదేశ్‌కు స్థిరమైన రాజధాని లేకుండా చేసిన విషయాన్ని ప్రజలు ఎప్పటికీ మర్చిపోలేరన్నారు. ఇప్పుడు కూటమి ప్రభుత్వం గౌరవ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సహకారంతో, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారథ్యంలో, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ , మంత్రి నారా లోకేష్ సంకల్పంతో అమరావతిని తిరిగి ఒకే రాజధానిగా నిలబెట్టడం చారిత్రాత్మక ఘట్టమని పేర్కొన్నారు. ప్రత్యేకంగా అమరావతి రైతులు, మహిళలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకునే క్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు , మంత్రి నారా లోకేష్ చూపిన పట్టుదల, పోరాట స్ఫూర్తి ఈ విజయానికి ప్రధాన కారణమని మంత్రి ఫరూక్ తెలిపారు. శాంతియుతంగా పోరాడిన రైతుల త్యాగాలకు ఇది దక్కిన న్యాయం అని అన్నారు. ఇవాళ ఆంధ్రప్రదేశ్ ప్రజలందరికీ పండుగ రోజు అని, ఇకపై రాబోయే తరతరాలకు అమరావతి అభివృద్ధి మరియు సంక్షేమానికి రెండు కళ్లుగా నిలుస్తుందని, ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందే బ్రాండ్‌గా అమరావతి రూపుదిద్దుకుంటుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ ఆనందాన్ని ప్రజలతో కలిసి పండుగలా జరుపుకుంటున్నామని తెలిపారు. ఈ సందర్భంగా గౌరవ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గారికి, కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా మద్దతుతో, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి, మంత్రి నారా లోకేష్ కి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి రామచంద్రరావు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకుల అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# ఏ దాడి చేసినా తిప్పికొడతాం : ఇరాన్ పార్లమెంట్ స్పీకర్

టెహ్రాన్ : పల్లె వెలుగు ఏప్రిల్ 2



పునర్నిర్మాణానికి నడుం బిగించండి. ఇరాన్ సుప్రీం నేత మొజ్తాబా ఖమేనీ. ఇస్లామిక్ గణతంత్ర దినోత్సవం సందర్భంగా సందేశం అమెరికా- ఇజ్రాయిల్ తమపై అకారణంగా దాడులు చేస్తున్నాయని ఇరాన్ సుప్రీం నేత మొజ్తాబా ఖమేనీ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ దాడుల కారణంగా దెబ్బతిన్న మౌలిక సదుపాయాలను తిరిగి పునరుద్ధరించడానికి నడుం బిగించాలని ఆయన పిలుపునిచ్చారు. ఇందుకోసం దేశవ్యాప్త కార్యక్రమం చేపట్టాలని నిర్దేశించారు. ఇస్లామిక్ గణతంత్ర దినోత్సవం, జాతీయ ప్రకృతి దినం సందర్భంగా ప్రజలను ఉద్దేశించి ఆయన ఒక సందేశం విడుదల చేశారు. అమెరికా- ఇజ్రాయిల్ తమ దేశంపై కొనసాగిస్తోన్న నీచమైన, దురాక్రమణ దాడులను మొజ్తాబా తీవ్రంగా ఖండించారు. ఇరాన్ అభివద్ధిని విస్తరించడం, ఉజ్వల భవిష్యత్తుకు ప్రయత్నాలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సందర్భంగా ఇరాన్‌లోని మినాబ్ పాఠశాలపై జరిగిన దాడి గురించి మొజ్తాబా ప్రత్యేకంగా ప్రస్తావించారు. ఈ ఘటనలో 186 మంది ప్రాణాలు కోల్పోయారని, వీరికి నివాళిగా పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో నిర్వహిస్తున్న మొక్కలు నాటే కార్యక్రమంలో ప్రజలందరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు.అమెరికా టెహ్రాన్‌పై అమెరికా- ఇజ్రాయిల్ సంయుక్తంగా చేపట్టిన యుద్ధం 34వ రోజుకు చేరుకుంది. ఇరుదేశాల పరస్పర దాడుల వల్ల పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితులు తలెత్తుతున్నాయి. ఇందుకోసం 7 మిలియన్ల ఇరానీయులు సిద్ధంగా ఉన్నారని ప్రకటించారు. అమెరికాతో సంప్రదింపుల భాగస్వామిగా పేరు వినిపిస్తున్న మహమ్మద్ బఘేర్ ఖాలిబాఫ్, యుద్ధం ప్రారంభమైనప్పటి నుంచి అమెరికాకు సవాలు విసురుతూ వరుసగా ఆన్‌లైన్ పోస్టులు పెడుతున్నారు.

# మొక్కజొన్న కొనుగోలు కేంద్రాల ఏర్పాటు,2400 ప్రభుత్వ మద్దతు ధర అమలు కొరకు

# ఏప్రిల్ 9 న జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద జరుగు ధర్నాకు తరలి రండి

**ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం.**

**రుద్రవరం. పల్లె వెలుగు :**

నంద్యాల జిల్లాలో మొక్కజొన్న పంట సాగుచేసి, అధిక పెట్టుబడులు పెట్టి, పంట కల్లాలలోకి వచ్చిన తర్వాత పాలక ప్రభుత్వాలు తాము చట్టం చేసిన మద్దతు ధరల చట్టాన్ని సకాలంలో అమలు చేయకపోవడం మూలంగా మరియు మధ్య దళారులంతా సిండికేట్ గా మారి అది తక్కువ ధరకు మొక్కజొన్నలు చేయడం వలన జిల్లాలోని మొక్కజొన్న రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. ప్రభుత్వాలు చెప్పే చట్టం ప్రకారం క్వింటా మొక్కజొన్నలు 2400 రూపాయలకు కొనాల్సి ఉండగా ప్రస్తుతం దళారులు 1600 రూపాయల కు మాత్రమే కొనుగోలు చేస్తున్నారు. ఈ ప్రకారం ఈ ప్రకారం మన జిల్లాలో మొక్కజొన్న సాగుచేసిన ప్రతి రైతు , ప్రతి ఎకరా పైన సుమారు 25 వేల నుండి 30 వేల రూపాయల వరకు నష్టపోతున్నారు. అందువల్ల జిల్లాలోని అధికార యంత్రాంగం మరియు ప్రజాప్రతినిధులు వెంటనే జోక్యం చేసుకొని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి తీసుకువచ్చి, జిల్లాలోని అన్ని మండల కేంద్రాలలో ప్రభుత్వం



మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయించాలని, క్వింటా 2400 రూపాయల ప్రకారం ప్రభుత్వమే రైతుల వద్ద ఉన్న మొత్తం మొక్కజొన్నలను కొనుగోలు చేయాలని కోరుతూ ఏప్రియల్ తేదీ 9న నంద్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద జరుగు ధర్నాకు జిల్లాలోని రైతులందరూ రాజకీయాలకతీతంగా తరలి రావాలని ఆంధ్ర ప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి టి.రామచంద్రుడు,సంఘం జిల్లా కమిటీ సభ్యులు జి . శ్రీనివాస రెడ్డి ప్రకటన ద్వారా రైతులను కోరారు. రుద్రవరం మండలంలోని కోటకొండ,కొత్తూరు, శ్రీరంగాపురం, అప్పనపల్లె, పెద్ద కంబలూరు గ్రామాల్లో కరపత్రాలు పంచుతూ రైతుల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతు సంఘం నాయకులు రామచంద్రుడు మాట్లాడుతూ ఖరీఫ్ లో అధిక వర్షాలతో దిగుబడి తగ్గి ,కొనుగోలు కేంద్రాలు లేక నష్టపోయిన రైతులకు అండగా నిలువాల్సిన కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు ఒకరిపై మరొకరు మాటలతో కాలయాప న చేసే రైతాంగాన్ని మోసం చేశారు. నేడురబీ సీజన్లో కాస్త పంట దిగుబడి పెరిగినా పాలక పక్షం నిర్లక్ష్యం వల్ల జిల్లాలో ఏ ఒక్క చోట కూడా ప్రభుత్వ కేంద్రాలుపెట్టడం లేదు. ట్రంప్ కు లొంగిపోయిన మోడీ మన దేశ రైతులకు నష్టం కలిగించే విధంగా అమెరికా నుండి మొక్కజొన్నలు దిగుమతి చేసుకోవటానికి ఒప్పందాలు చేసుకోవడం, ప్రస్తుతం ఇరాన్ దేశంతో అమెరికా, ఇజ్రాయిల్ దేశాలు చేస్తున్న యుద్ధాల ఫలితంగా మన దేశ రైతుల ఉత్పత్తులు ఎగుమతులు ఆగిపోయి తీవ్రమైన సంక్షోభంలో రైతాంగం ఉన్నారు. అందువల్ల కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు రైతాంగాన్ని అప్పుల ఊబి నుండి గట్టెక్కించేందుకై వెంటనే నంద్యాల జిల్లాలో మార్క్ఫెడ్ సంస్థ ద్వారా రైతుల వద్ద ఉన్న మొత్తం మొక్కజొన్నలను కొనుగోలు చేయాలని ప్రకటన ద్వారా కోరారు.

# అమరావతి రాజధానికి చట్టబద్ధత కల్పించినందుకు సంబరాలు





**భారీ మోటర్ సైకిల్ ర్యాలీ**

**జిల్లా టిడిపి అధ్యక్షురాలు గుడిసె ఆది కృష్ణమ్మ ఆధ్వర్యంలో ఘనంగా మోటర్ బైక్ ర్యాలీ.**

**ఆదోని (పల్లె వెలుగు):**

ఆంధ్రప్రదేశ్‌కు ఏకైక రాజధానిగా అమరావతికి చట్టబద్ధత కల్పించే దిశగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 2026 మార్చి 28న శాసనసభ ప్రత్యేక సమావేశం నిర్వహించి తీర్మానాన్ని ఆమోదించి కేంద్ర ప్రభుత్వానికి పంపారు. అనంతరం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా సహకారంతో పార్లమెంటులో బిల్లును ప్రవేశపెట్టగా, అది ఏకగ్రీవంగా ఆమోదం పొందింది.ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, అలాగే కేంద్రంలోని మిత్రపక్షాల నాయకులకు కర్నూలు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షురాలు గుడిసె ఆది కృష్ణమ్మ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ సందర్భంగా కర్నూలు తెలుగు యువత అధ్యక్షుడు ఎస్. అబ్బాస్ మరియు పార్టీ నాయకులు, కార్యకర్తలతో



కలిసి నగరంలోని కొండారెడ్డి బురుజు వద్ద నుంచి జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయం వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం పార్టీ కార్యాలయం వద్ద బాణాసంచా కాల్చి, స్వీట్లు పంచుతూ ఆనందోత్సాహాలతో సంబరాలు జరుపుకున్నారు ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి మాస్టర్స్ క్రీడల్లో రాణించిన కర్నూలు పోలీసు క్రీడాకారులు

**విజేతలైన పోలీసు క్రీడాకారులను అభినందించిన...**

**కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్**

**పల్లె వెలుగు కర్నూలు రిపోర్టర్ :**

ఆంధ్రప్రదేశ్ శాప్ లీగ్ మాస్టర్స్ క్రీడలలో పాల్గొని బంగారు, వెండి, కాంస్యం పతకాలు సాధించిన ఆర్ ఎస్సై, కానిస్టేబుల్ ను జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ అభినందించారు.గుంటూరు ఆచార్య నాగార్జున యూనివర్సిటిలో మార్చి 30, 31 తేదిలలో 35 నుండి 45 ఏళ్ళ వయస్సు విభాగంలో ఈ రాష్ట్ర స్థాయి పోటీలు జరిగాయి. ఈ పోటిలలో ఆర్ ఎస్సై పి.ఆర్ మహేశ్వరెడ్డి, కానిస్టేబుల్ శివకుమార్ లు పతకాలు సాధించారు. ఈ సంధర్భంగా గురువారం జిల్లా పోలీసు కార్యాలయంలో విజేతలైన పోలీసు క్రీడాకారులు కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. కర్నూలు ఎస్పీ మెడల్స్ మరియు శాలువతో సన్మానించి ప్రత్యేక అభినందనలు తెలిపారు. పోలీసు విధులలో ఒత్తిడితో ఉంటూ క్రీడలలో కూడా రాణించడం గర్వకారణమని, భవిష్యత్తులో మరిన్ని పతకాలు సాధించి జిల్లా పోలీసు శాఖకు మరింత మంచి పేరు తీసుకురావాలని జాతీయ, అంతర్జాతీయ స్ధాయిలలో రాణించాలని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ ఆకాంక్షించారు. ఆర్ ఎస్సై పి.ఆర్ మహేశ్వర రెడ్డి ...గుంటూరు ఆచార్యయూనివర్సిటిలో 800 మీటర్ల పరుగు పందెంలో బంగారు పతకం,1500 మీటర్ల పరుగు పందెంలో వెండి పతకం సాధించారు.గత 5



సంవత్సరాలుగా మాస్టర్స్ అథ్లెటిక్స్ లలో పాల్గొంటూ , చెన్నై నేషనల్ మీట్ లలో కూడా ప్రతిభ చూపారు. కానిస్టేబుల్ శివకుమార్ ..(కర్నూలు ట్రాఫిక్ పియస్)గుంటూరు ఆచార్య యూనివర్సిటీలో లాంగ్ జంప్ లో క్యాంస పతకం సాధించారు. గతంలో సౌత్ జోన్ నేషనల్స్, కేరళ జూనియర్స్ నేషనల్ , రాష్ట్ర మరియు జిల్లా స్ధాయి లాంగ్ జంప్ పోటీలలో కూడ ప్రతిభ చూపారు. వీరిద్దరూ జాతీయ స్థాయి క్రీడలలో కూడా పాల్గొంటారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ పాటు ఆర్ ఐ జావేద్, మాస్టర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ పాండురంగారెడ్డి, సెక్రటరీ రవికుమార్ ఉన్నారు.

## ఘనంగా ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ జన్మదిన వేడుకలు



**రుద్రవరం. పల్లె వెలుగు :**

మండల కేంద్రం రుద్రవరంలోని అమ్మవారు శాల నాలుగు రోడ్లకూడలిలో ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. గురువారం సాయంత్రం నంద్యాల జిల్లా ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి కొమ్మలపాటి రాజారావు, మండల టిడిపి కన్వీనర్ లింగం వెంకట రంగనాయకులు శెట్టి, ఆధ్వర్యంలో ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ చిత్రపటం ముందు కేక్ కట్ చేసి నాయకులు, కార్యకర్తలు జన్మదిన వేడుకల సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు అల్లడి చంద్రశేఖర్ యాదవ్, బండారు బాలరాజు యాదవ్, లక్ష్మీకాంత్ యాదవ్, మీసాల లక్ష్మీ నరసయ్య, గాంధీసురేష్, రామయ్య, పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఏప్రిల్ 4న మేజర్ పంచాయతీ మార్కెట్ వేలం పాటలు -ఈవో రామకృష్ణ

**రుద్రవరం. పల్లె వెలుగు :**



ఏప్రిల్ 4 వ తేదీన రుద్రవరం మేజర్ పంచాయతీ మార్కెట్ వేలం పాటలు1 సచివాలయంలో శనివారం నిర్వహిస్తున్నట్లు ఇంచార్జి ఈవో వడ్డె రామకృష్ణ తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ డివిజనల్ పంచాయతీరాజ్ అధికారి రాంబాబు ఆదేశాల మేరకు మార్కెట్ వేలంపాటలను నిర్వహిస్తున్నామన్నారు. వారం సంత మార్కెట్ కు రూ1 లక్ష రూపాయలు, దినసరి మార్కెట్కు రూ 50,000 చొప్పున డిపాజిట్ చెల్లించి వేలంపాటల్లో పాల్గొనవచ్చునారు. వేలం పాటలు అధికారుల ఆదేశాల అనుసారము నిబంధనల ప్రకారం నిర్వహిస్తామన్నారు.

## 10 పరీక్షలు ప్రశాంతమైన వాతావరణంలో జరిగాయి -రాష్ట్ర పరిశీలకులు ఎం,అనురాధ



**రుద్రవరం. పల్లె వెలుగు :**

10 పరీక్షలు ప్రశాంతమైన వాతావరణంలో జరిగాయని పరీక్షల రాష్ట్ర పరిశీలకులు ఎం ,అనురాధ అన్నారు. గురువారం మండలంలోని నరసాపురంలోని సెయింట్ థామస్ మార్థోమ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో ఏర్పాటు చేసిన 10వ తరగతి పరీక్షా కేంద్రాన్ని రాష్ట్ర పరిశీలకులు ఎం అనురాధ సందర్శించి తనిఖీ చేశారు. పరీక్షలు జరుగుతున్న తీరును, విద్యార్థులకు కల్పించిన వసతులను ఆమె నిశితంగా పరిశీలించారు. కేంద్రంలో నిబంధనల ప్రకారం ఏర్పాట్లు పకడ్బందీగా ఉన్నాయని, విద్యార్థులు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాస్తున్నారని ఆమె ఈ సందర్భంగా సంతృప్తి వ్యక్తం చేశారు. పరీక్షల నిర్వహణలో పారదర్శకతను పాటిస్తున్న పాఠశాల యాజమాన్యాన్ని మరియు సిబ్బందిని ఆమె అభినందించారు. పరీక్ష నిర్వహణఅధికారులు చీఫ్ సుబ్బరాయుడు, డిపార్మెంటల్ ఆఫీసర్ మస్తాన్ పరీక్షా కేంద్రం అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# రాజధానిగా అమరావతి చరిత్రలో సువర్ణ అధ్యాయం



మహానంది, పల్లె వెలుగు

అమరావతిని ఆంధ్రుల ఏకైక రాజధానిగా గుర్తించడమే కాకుండా, పార్లమెంట్ సాక్షిగా చట్టబద్ధత కల్పించడం రాష్ట్ర చరిత్రలో ఒక సువర్ణ అధ్యాయం అని తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ కంచర్ల శివయ్య, మండల క్లస్టర్ ఇన్చార్జి నరాల చంద్రమౌళీశ్వర్ రెడ్డి లు పేర్కొన్నారు.గురువారం రాత్రి మహానందిలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖరరెడ్డి, నంద్యాల కేసీ కెనాల్ ప్రాజెక్టు ఛైర్మన్ బన్నూరు రామలింగారెడ్డిల పిలుపు మేరకు కొవ్వొత్తులతో కూటమి నేతలు ర్యాలి నిర్వహించారు.వారు మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పట్టుదలకు, రాష్ట్ర ప్రజల ఆకాంక్షకు దక్కిన గౌరవం అన్నారు. లోక్‌సభలో అమరావతికి చట్టబద్ధత లభించడం రాష్ట్ర ప్రజల విజయం అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు కిరణ్ కుమార్ గౌడ్, గోపవరం సొసైటీ ఛైర్మన్ గంగవరపు ఉమామహేశ్వర్ రెడ్డి, కూటమి నేతలు, తదితరులు పాల్గొన్నారు.

# అమరావతి రాజధానిపై అంబరానంటిన సంబరాలు

చారిత్రాత్మకమైన విజయం జనసేన నాయకుడు ఇరిగెల సూర్యనారాయణ రెడ్డి




ఆళ్లగడ్డ ప్రతినిధి ఏప్రిల్ 2 పల్లె వెలుగు

ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిని చట్టబద్ధత కల్పించడం ఒక చారిత్రాత్మకమైన విజయమని నియోజకవర్గ జనసేన పార్టీ సీనియర్ నాయకులు ఇరిగెల రాంపుల్లారెడ్డి సోదరులు ఇరిగెల సూర్యనారాయణ రెడ్డి పేర్కొన్నారు జనసేన పార్టీ నాయకుడు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు గురువారం నాడు జనసేన కార్యాలయంలో అమరావతి రాజధాని ఏర్పడడం పై తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తూ కేక్ కట్ చేసి బాణాసంచా పేల్చి సంబరాలు జరుపుకున్నారు..ఈ సందర్భంగా ఇరిగెల సూర్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ...న్యాయానికి దక్కిన విజయం ఐదు కోట్ల ఆంధ్రుల కలల రాజధాని అమరావతికి నేడు పార్లమెంట్ సాక్షిగా చట్టబద్ధత లభించడం చారిత్రాత్మక ఘట్టం. ఇది రాజధాని రైతుల పోరాటానికి, మద్దతు గా నిలిచిన భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా మరియు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, నారా లోకేష్ పట్టుదలకు దక్కిన విజయం అన్నారు ఈ కార్యక్రమంలో జనసేన సైనికులు కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# ఆళ్లగడ్డ లో బస్సు దిగుతూ దొర్నిపాడువ్యక్తి మృతి

దొర్నిపాడు ఏప్రిల్ 2 పల్లె వెలుగు న్యూస్



ఆళ్లగడ్డ ఆర్టీసీ బస్టాండ్ లో గురువారందొర్నిపాడు గ్రామానికి చెందిన వ్యక్తిబస్సు దిగుతూ మృతిచెందినట్లు సమాచారం తెలిసిన వివరాలు మేరకు దొర్నిపాడు గ్రామానికి చెందినఎర్రన్న గారి సాలయ్య(60) అనే వ్యక్తి గురువారం మృతి చెందాడు. సాలయ్య కడప జిల్లా ఒంటి మొట్ట ఆలయంలో దర్శం చేసుకొని తిరిగి స్వాగ్రామానికి బయలు దేరాడు. మైదుకూరు నుండి ఆలసట, కళ్లు తిరగడం వంటి ల క్షణాలతో అలాగే బస్సులో ఆళ్లగడ్డ డిపో వరకు వచ్చాడు. బస్సు దిగుతూ ఒక్కసారిగా కింద పడిపోయాడు. దీంతో అక్కడున్నవారు 108 అంబులెన్స్ లో చికిత్స నిమిత్తం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని విచారణచేపట్టినట్లు సమాచారం.

# ఐదేళ్ల పోరాటంతో స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణను అడ్డుకున్నాం

ఉక్కు పరిరక్షణకు భారీ ప్రదర్శన

కలెక్టరేట్ (విశాఖపట్నం) :

వైజాగ్ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షల శిబిరానికి గురువారంతో ఐదేళ్లు పూర్తయిన సందర్భంగా విశాఖ అఖిలపక్ష కార్మిక, ప్రజా సంఘాల జెఏసి ఆధ్వర్యంలో విశాఖ నగరంలో భారీ కార్మిక ప్రదర్శన, సభ నిర్వహించారు. తొలుత దొండపర్తి వద్ద గల రైల్వే డిఆర్ఎం కార్యాలయం నుంచి జివిఎంసి గాంధీ విగ్రహం వరకు భారీ ప్రదర్శన చేపట్టారు. కార్మికులు, యువత, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు. కేంద్ర ప్రభుత్వ కార్పొరేట్ అనుకూల విధానాలపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జెఏసి ఛైర్మన్ ఎం.జగ్గునాయుడు, విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ నాయకులు జె.అయోధ్యరాం, డి.ఆదినారాయణ, ఎం. రాజశేఖర్, సిఎఫ్‌టియుఐ జాతీయ అధ్యక్షులు ఎన్.కనకారావు, వైఎస్ఆర్‌టియుసి జోనల్ అధ్యక్షులు పివి.సురేష్, ఐఎఫ్‌టియు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం.వెంకటేశ్వర్లు మాట్లాడారు. 2021 జనవరి 21న కేంద్ర ప్రభుత్వం స్టీల్‌ప్లాంట్‌ను స్ట్రాటజిక్ సేల్ పేరిట వంద శాతం ప్రైవేటుపరం చేస్తామని ప్రకటించినప్పటి నుంచి నిరంతరాయంగా పోరాటం కొనసాగుతోందని తెలిపారు. 2021 ఏప్రిల్ 2న ప్రారంభమైన రిలే నిరాహార దీక్ష శిబిరానికి విఘ్నాలు ఎదురైనా ఐదేళ్లుగా నిలకడగా కొనసాగుతుండటం కార్మికవర్గ ఐక్యతకు నిదర్శనమన్నారు. స్టీల్‌ప్లాంట్ అమ్మకాన్ని ఒక సంవత్సరంలో పూర్తి చేయాలని కేంద్రం భావించిందని, ప్రజా, కార్మిక పోరాటం వల్ల ఇంతవరకూ ఒక్క శాతం వాటాను కూడా అమ్మలేకపోయిందని తెలిపారు. ఇది ప్రజా విజయమని ఉద్ఘాటించారు. పోరాటంలో భాగస్వాములవుతున్న సంఘాలకు, ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. అనకాపల్లి జిల్లాలో నిర్మిస్తున్న మిట్టల్ స్టీల్‌ప్లాంట్‌కు వేల కోట్ల రాయితీలు, పన్ను మినహాయింపులు, విద్యుత్, నీటి సదుపాయాలు కల్పిస్తూ విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను నిర్లక్ష్యం చేయడం దుర్మార్గమని విమర్శించారు. విశాఖ ఉక్కుపై లేని ప్రేమ మిట్టల్‌పై ఎందుకు? అని ప్రశ్నించారు. విశాఖ స్టీల్‌ప్లాంట్ రక్షణ కోసం ఎలాంటి పోరాటాలకైనా కార్మికులు, ప్రజలు సిద్ధంగా ఉన్నారని స్పష్టం చేశారు. విశాఖ ఉక్కును ధ్వంసం చేసి ఆర్సెలార్ మిట్టల్‌కు ఊడిగం చేసేందుకు కేంద్రంలోని మోడీ ప్రభుత్వం పూనుకుంటే, దీనిని నివారించాల్సిన రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వ ద్రోహంలో పాలుపంచుకోవడం




రాష్ట్ర ప్రజలను, విశాఖ ఉక్కు కార్మిక కుటుంబాలను మోసం చేయడమే అవుతుందన్నారు. సభకు సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్‌కెఎస్‌వి.కుమార్, ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి అచ్యుతరావు, ఐఎన్‌టియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి బి.నాగభూషణం అధ్యక్షత వహించారు. పలు కార్మిక, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.కార్మిక పోరాటం వల్ల ఇంతవరకూ ఒక్క శాతం వాటాను కూడా అమ్మలేకపోయిందని తెలిపారు. ఇది ప్రజా విజయమని ఉద్ఘాటించారు. పోరాటంలో భాగస్వాములవుతున్న సంఘాలకు, ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. అనకాపల్లి జిల్లాలో నిర్మిస్తున్న మిట్టల్ స్టీల్‌ప్లాంట్‌కు వేల కోట్ల రాయితీలు, పన్ను మినహాయింపులు, విద్యుత్, నీటి సదుపాయాలు కల్పిస్తూ విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను నిర్లక్ష్యం చేయడం దుర్మార్గమని విమర్శించారు. విశాఖ ఉక్కుపై లేని ప్రేమ మిట్టల్‌పై ఎందుకు? అని ప్రశ్నించారు. విశాఖ స్టీల్‌ప్లాంట్ రక్షణ కోసం ఎలాంటి పోరాటాలకైనా కార్మికులు, ప్రజలు సిద్ధంగా ఉన్నారని స్పష్టం చేశారు. విశాఖ ఉక్కును ధ్వంసం చేసి ఆర్సెలార్ మిట్టల్‌కు ఊడిగం చేసేందుకు కేంద్రంలోని మోడీ ప్రభుత్వం పూనుకుంటే, దీనిని నివారించాల్సిన రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వ ద్రోహంలో పాలుపంచుకోవడం రాష్ట్ర ప్రజలను, విశాఖ ఉక్కు కార్మిక కుటుంబాలను మోసం చేయడమే అవుతుందన్నారు. సభకు సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్‌కెఎస్‌వి.కుమార్, ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి అచ్యుతరావు, ఐఎన్‌టియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి బి.నాగభూషణం అధ్యక్షత వహించారు. పలు కార్మిక, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# యుద్ధంతో భారీగా పెరిగిన మెటీరియల్ ధరలు

గృహ నిర్మాణదారులపై భారం

కొనుగోలుకు వెనకడుగు

కృష్ణా ప్రతినిధి :

ఇరాన్‌పై అమెరికా-ఇజ్రాయిల్ చేస్తోన్న యుద్ధ ప్రభావం గృహ నిర్మాణ రంగంపైనా పడింది. రంగులు, టైల్స్, ఉపకరణాలు, పివిసి పైపుల ధరలు భారీగా పెరిగాయి. పెట్రోలియం ఉత్పత్తుల బై ప్రొడెక్టులతో వీటిని తయారు చేస్తారు. యుద్ధం నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం పారిశ్రామిక డీజిల్‌పై లీటర్‌కు రూ.22 పెంచింది. గృహ నిర్మాణాల్లో అత్యంత కీలకంగా ఉపయోగించే పెట్రోలియం అనుబంధ ప్లాస్టిక్ ఉత్పుత్తుల ధరలు భారీగా పెరగడంతో ప్రభుత్వ సంక్షేమ పథకాల కింద గృహాలు నిర్మించుకుంటున్న లబ్ధిదారులు, సొంతంగా ఇళ్లు నిర్మించుకుంటున్న వారు, బిల్డర్లు ఆందోళన చెందుతున్నారు. ఆయా పరికరాల కొనుగోలుకు గృహ నిర్మాణదారులు వెనుకాడడంతో అమ్మకాలు తగ్గాయని వ్యాపారులు చెప్తున్నారు. రెండు వారాల్లో పది అడుగుల పొడవు, అంగుళం వ్యాసార్థం ఉన్న పివిసి పైపు ధర రూ.50 నుంచి రూ.70కు, 20 అడుగుల పొడవు, నాలుగు అంగుళాల డ్రెయినేజీ పైపు రూ.740 నుంచి రూ.1150కు, పివిసి పైపులకు ఉపయోగించే ఎల్‌బోలు, బెండ్‌లు, బాక్సలు 60 శాతం వరకు, ఆరు యాంప్స్ స్విచ్ రూ.22 నుంచి రూ.28కు, ఎలక్ట్రికల్ కేబుల్స్ (వైర్ కాయల్) ధర రూ.1,750 నుంచి రూ.2,100కు పెరిగింది. నాలుగు లీటర్ల పెయింట్ డబ్బా రూ.1,100 నుంచి రూ.1,200కు, తిన్నర్ (కర్పంటాయిల్) లీటరు రూ.100 నుంచి రూ.125కు చేరుకుంది. చెక్క పాలిష్ వేయడానికి అవసరమైన తిన్నర్ సరఫరాను కంపెనీలు నిలిపివేశాయి. డీలర్లకు స్టాక్‌లేదని కంపెనీలు చెబుతున్నాయి. ఏప్రిల్ ఒకటి నుంచి రంగులు, టిన్నర్ తదితరాల ధరలు మరో 15 శాతం వరకు పెంచుతున్నట్లు ఆయా కంపెనీల నుండి సెల్ ఫోన్లకు సందేశాలు వచ్చాయని వ్యాపారులు చెబుతున్నారు. గృహ నిర్మాణానికి ఉపయోగించే వివిధ రకాల మెరిటీయల్ ధరలు యుద్ధం వల్ల 20 శాతం వరకు పెరిగాయి. దీనికి ముందే ఇనుము ధర టన్ను రూ.63 వేల నుంచి రూ.75 వేలకు పెరిగింది. ప్రస్తుతం రూ.78 వేలకు చేరుకుంది. దీంతో, గృహ నిర్మాణం భారంగా మారింది. కృష్ణా జిల్లాలో 16,511 మందికి వివిధ ప్రభుత్వ సంక్షేమ పథకాల కింద గృహాలు మంజూరయ్యాయి. 400 మంది లబ్ధిదారులు ఉగాదికి గృహ నిర్మాణాలు పూర్తి చేశారు. మరో 16,111 గృహాలు వివిధ దశల్లో ఉన్నాయి. ప్రభుత్వ గృహ పథకం కింద 300 చదరపు అడుగుల్లో నిర్మించుకునే గృహానికి రెండు వేల కిలోల ఇనుము, వెయ్యి చదరపు అడుగుల్లో డబుల్ బెడ్‌రూమ్ గృహ నిర్మాణానికి ఐదు వేల కిలోల ఇనుము అవసరం. గతంతో పోలిస్తే 300 చదరపు అడుగుల్లో నిర్మాణం చేపట్టిన వారు రూ.30 వేలు, వెయ్యి చదరపు అడుగుల్లో గృహ నిర్మాణం చేపట్టిన వారు రూ.75 వేలు అదనంగా ఐరన్ కొనుగోలుకే ఖర్చు చేయాల్సి వస్తోంది. పెరిగిన విద్యుత్ ఉపకరణాలు, రంగులు తదితరాల ఖర్చులన్నీ కలుపుకుంటే లబ్ధిదారులపై రూ.50 వేలు, వ్యక్తిగతంగా గృహాలు నిర్మించుకునేవారిపై రూఫ్ సీలింగ్‌తో కలిపి రూ.4 లక్షల వరకు అదనపు భారం పడుతోందని చెబుతున్నారు. ఇల్లు తరువాత కట్టుకుంటా :-తుమ్మల ధనలక్ష్మి, పెదపారుపూడి, కృష్ణా జిల్లా ప్రభుత్వ స్కీములో ఇంటి కోసం దరఖాస్తు చేశాను. అధికారుల చుట్టూ ఎన్నిసార్లు తిరిగినా ఇల్లు మంజూరవ్వలేదు. సొంత డబ్బులతో పిల్లర్లు వరకు నిర్మించుకున్నాను. కొద్ది రోజుల్లోనే ఇనుము, విద్యుత్ ఉపకరణాల ధరలు పెరగడం భారంగా మారింది. ఈ పరిస్థితుల్లో కొద్దిరోజులు ఆగి ఇల్లు కట్టు కోవాలనుకుంటున్నాను. వ్యాపారం సాగడం లేదు : మామిడి మురళీ కృష్ణ, ఛాంబర్ ఆఫ్ కామర్స్ కృష్ణా జిల్లా మచిలీపట్నం పూర్వ ప్రధాన కార్యదర్శి విద్యుత్ ఉపకరణాలు, పివిసి పైపుల ధరలు ఒక్కసారిగా 20 నుంచి 25 శాతం వరకు పెరిగాయి. ఇసుక మోయడానికి ఉపయోగించే గమేళా (డిప్ప) ఖరీదు రూ.100 నుంచి 150కు పెరిగింది. యుద్ధం కారణంగా పెరిగిన ధరలు కొద్ది రోజుల్లో తగ్గుతాయని లబ్ధిదారులు భావిస్తున్నారు. గృహాల నిర్మాణం చివరి దశలో కొద్దిపాటి ఫినిషింగ్



వర్కులు చేసే వారు మినహా ఇతరులెవరూ పెరిగిన ధరలకు వీటిని కొనడం లేదు. వ్యాపారాలు సాగడం లేదు. భారంగా అపార్టుమెంట్ల నిర్మాణం : సప్తగిరి కన్‌స్ట్రక్షన్స్, గద్దె తిరుపతిరావు, బిల్డర్, విజయవాడ విజయవాడ భవానీపురం ప్రాంతంలో కంపెనీ అపార్టుమెంట్ నిర్మాణం చేపట్టాం. మెటీరియల్ వ్యయం 20 శాతానికిపైగా పెరగడంతో నిర్మాణం భారంగా మారింది.అదనంగా ఐరన్ కొనుగోలుకే ఖర్చు చేయాల్సి వస్తోంది. పెరిగిన విద్యుత్ ఉపకరణాలు, రంగులు తదితరాల ఖర్చులన్నీ కలుపుకుంటే లబ్ధిదారులపై రూ.50 వేలు, వ్యక్తిగతంగా గృహాలు నిర్మించుకునేవారిపై రూఫ్ సీలింగ్‌తో కలిపి రూ.4 లక్షల వరకు అదనపు భారం పడుతోందని చెబుతున్నారు. ఇల్లు తరువాత కట్టుకుంటా :-తుమ్మల ధనలక్ష్మి, పెదపారుపూడి, కృష్ణా జిల్లా ప్రభుత్వ స్కీములో ఇంటి కోసం దరఖాస్తు చేశాను. అధికారుల చుట్టూ ఎన్నిసార్లు తిరిగినా ఇల్లు మంజూరవ్వలేదు. సొంత డబ్బులతో పిల్లర్లు వరకు నిర్మించుకున్నాను. కొద్ది రోజుల్లోనే ఇనుము, విద్యుత్ ఉపకరణాల ధరలు పెరగడం భారంగా మారింది. ఈ పరిస్థితుల్లో కొద్దిరోజులు ఆగి ఇల్లు కట్టు కోవాలనుకుంటున్నాను. వ్యాపారం సాగడం లేదు : వివిధ దశల్లో ఉన్నాయి. ప్రభుత్వ గృహ పథకం కింద 300 చదరపు అడుగుల్లో నిర్మించుకునే గృహానికి రెండు వేల కిలోల ఇనుము, వెయ్యి చదరపు అడుగుల్లో డబుల్ బెడ్‌రూమ్ గృహ నిర్మాణానికి ఐదు వేల కిలోల ఇనుము అవసరం. గతంతో పోలిస్తే 300 చదరపు అడుగుల్లో నిర్మాణం చేపట్టిన వారు రూ.30 వేలు, వెయ్యి చదరపు అడుగుల్లో గృహ నిర్మాణం చేపట్టిన వారు రూ.75 వేలు అదనంగా ఐరన్ కొనుగోలుకే ఖర్చు చేయాల్సి వస్తోంది. పెరిగిన విద్యుత్ ఉపకరణాలు, రంగులు తదితరాల ఖర్చులన్నీ కలుపుకుంటే లబ్ధిదారులపై రూ.50 వేలు, వ్యక్తిగతంగా గృహాలు నిర్మించుకునేవారిపై రూఫ్ సీలింగ్‌తో కలిపి రూ.4 లక్షల వరకు అదనపు భారం పడుతోందని చెబుతున్నారు. ఇల్లు తరువాత కట్టుకుంటా :-తుమ్మల ధనలక్ష్మి, పెదపారుపూడి, కృష్ణా జిల్లా ప్రభుత్వ స్కీములో ఇంటి కోసం దరఖాస్తు చేశాను. అధికారుల చుట్టూ ఎన్నిసార్లు తిరిగినా ఇల్లు మంజూరవ్వలేదు. సొంత డబ్బులతో పిల్లర్లు వరకు నిర్మించుకున్నాను. కొద్ది రోజుల్లోనే ఇనుము, విద్యుత్ ఉపకరణాల ధరలు పెరగడం భారంగా మారింది. ఈ పరిస్థితుల్లో కొద్దిరోజులు ఆగి ఇల్లు కట్టు కోవాలనుకుంటున్నాను. వ్యాపారం సాగడం లేదు : మామిడి మురళీ కృష్ణ, ఛాంబర్ ఆఫ్ కామర్స్ కృష్ణా జిల్లా మచిలీపట్నం పూర్వ ప్రధాన కార్యదర్శి విద్యుత్ ఉపకరణాలు, పివిసి పైపుల మామిడి మురళీ కృష్ణ, ఛాంబర్ ఆఫ్ కామర్స్ కృష్ణా జిల్లా మచిలీపట్నం పూర్వ ప్రధాన కార్యదర్శి విద్యుత్ ఉపకరణాలు, పివిసి పైపుల ధరలు ఒక్కసారిగా 20 నుంచి 25 శాతం వరకు పెరిగాయి. ఇసుక మోయడానికి ఉపయోగించే గమేళా (డిప్ప) ఖరీదు రూ.100 నుంచి 150కు పెరిగింది. యుద్ధం కారణంగా పెరిగిన ధరలు కొద్ది రోజుల్లో తగ్గుతాయని లబ్ధిదారులు భావిస్తున్నారు. గృహాల నిర్మాణం చివరి దశలో కొద్దిపాటి ఫినిషింగ్ వర్కులు చేసే వారు మినహా ఇతరులెవరూ పెరిగిన ధరలకు వీటిని కొనడం లేదు. వ్యాపారాలు సాగడం లేదు. భారంగా అపార్టుమెంట్ల నిర్మాణం : సప్తగిరి కన్‌స్ట్రక్షన్స్, గద్దె తిరుపతిరావు, బిల్డర్, విజయవాడ విజయవాడ భవానీపురం ప్రాంతంలో కంపెనీ అపార్టుమెంట్ నిర్మాణం చేపట్టాం.

# ఆదివాసీల భూములు జోలికొస్తే ఖబడ్దార్ : సిపిఎం

**పార్వతీపురం రూరల్: ఏప్రిల్ 2, పల్లె వెలుగు**



పెత్తందార్లు ఆదివాసీ భూములు జోలికొస్తే ఖబడ్దార్ అని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గసభ్యులు కద్రక రామస్వామి హెచ్చరించారు. మండలంలోని రావికోన పంచాయతీ రంగాలగూడలో ఆ గ్రామ గిరిజనులతో మాట్లాడారు. తొలుత ర్యాలీ నిర్వహించారు. అనంతరం రామస్వామి మాట్లాడుతూ పశ్చిమగోదావరి జిల్లా నిడదవోలు నుంచి కొంతమంది పెత్తందారులు వచ్చి ఆదివాసీ భూములు తమ పేరున ఉన్నాయని, ఖాళీ చేయాలని, లేని పక్షంలో గ్రామాన్నిలేకుండా చేస్తామని బెదిరిస్తున్నారని అన్నారు. అంతేకాక స్థానిక ఎమ్మెల్యే విజయచంద్ర అండదండగా ఉన్నారని, తాము ఏం చెప్పితే అదే చేస్తారని గ్రామస్తులను ఆదివాసీలను బెదిరిస్తున్నారని అన్నారు. 2007లో ఆదివాసీలు తమ అవసరాల కోసం కద్రక తమన్నా, కద్రక సీతన్న, కద్రక లచ్చన్న, కద్రక రామన్న, కుసుమూరు సూరమ్మ 12 ఎకరాల భూమి అమ్మితే కొండ నుండి ఊరు దిగువ వరకు 25 ఎకరాల భూమిని వారి పేరున రిజిస్ట్రేషన్ చేసుకొని 19 ఏళ్ల తర్వాత తమ పేరున భూమి ఉంది కాబట్టి వెంటనే ఖాళీ చేయాలని బెదిరించడం సబబు కాదన్నారు. 2007లో గ్రామకంఠాన్ని పెత్తందారులు పేరున మార్చిన తర్వాత తమకు తెలిసి వెంటనే తహశీల్దార్ ఆఫీసులో విఆర్ఒకు విన్నవించుకోగా, గ్రామ కంఠాన్ని రద్దు చేయడం జరిగిందన్నారు. కాబట్టి అటువంటి పెత్తందారులను ఎస్సీ, ఎస్టీ అట్రాసిక్ యాక్ట్ కింద నమోదు చేసి వారిపై చర్యలు తీసుకోవాలని, ఆదివాసీల ప్రాణాలు కాపాడాలని, స్థానిక ఎమ్మెల్యే ఆదివాసీల పక్షాన ఉంటారో పెత్తందారులు పక్షం ఉంటారో తెల్చుకోవాలని కోరారు. ఈ సమస్యపై ఈనెల 6న కలెక్టరేట్‌లో ఈ సమస్యలపై భారీ ఎత్తున ఆందోళన ఉందని, అన్ని గిరిజన గ్రామాలు నుంచి కలిసి రావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు పి.రాము, హెచ్.బలరాం, ఆదివాసీ గిరిజన సంఘం నాయకులు పాల్గొన్నారు.

# కాకినాడ ప్రతినిధి విశ్వవిద్యాలయాలు సజనాత్మకత

**అధ్యయనాలను ప్రోత్సహించాలి**

**కాకినాడ ప్రతినిధి ఏప్రిల్ 2: పల్లె వెలుగు**




విశ్వవిద్యాలయాలు సజనాత్మకత, పరిశోధన, అంతరశాఖల అధ్యయనాన్ని ప్రోత్సహించాలని రాష్ట్ర గవర్నర్, ఛాన్సలర్ ఎస్.అబ్దుల్ నజీర్ సూచించారు. జెఎన్‌టియుకె 12వ స్నాతకోత్సవం గురువారం వర్శిటీ అలూమ్ని ఆడిటోరియంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు సాధించిన విజయాలు వారి కృషి, పట్టుదల, నిరంతర సాధనకు ప్రతీక అని పేర్కొన్నారు. కాన్వొకేషన్ కేవలం డిగ్రీలు ప్రధానం చేసే కార్యక్రమం మాత్రమే కాక విద్యార్థుల జీవితంలో ఒక కొత్త దశకు నాంది పలికే సందర్భమన్నారు. ప్రస్తుతం ప్రపంచం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మెషిన్ లెర్నింగ్, క్వాంటమ్ కంప్యూటింగ్, డేటా సైన్స్, రోబోటిక్స్, ఐఒటి వంటి ఆధునిక సాంకేతిక రంగాల వైపు వేగంగా పయనిస్తోందన్నారు. జెఎన్‌టియుకెలో ఇంటర్‌షిప్స్, ఫీల్డ్ విజిట్స్, కమ్యూనిటీ సేవా కార్యక్రమాల ద్వారా సమగ్ర అభ్యాసానికి ప్రాధాన్యత ఇస్తుండడం అభినందనీయమన్నారు. అమరావతి క్వాంటమ్ వ్యాలీ వంటి ప్రాజెక్టులు ఎపిని ఆధునిక సాంకేతిక పరిశోధనల కేంద్రంగా తీర్చిదిద్దుతాయన్నారు. విద్యార్థులు ఉద్యోగాల కోసం వెతుక్కునే వారిగా కాక ఉద్యోగాలను సృష్టించే నాయకులుగా ఎదగాలని సూచించారు. జెఎన్‌టియుకె డిజిటల్ ఇండియా కార్పొరేషన్ సహకారంతో డిజిలాకర్ ద్వారా విద్యార్థులకు డిజిటల్ సర్టిఫికెట్లు అందుబాటులోకి తీసుకురావడం గొప్ప ముందడుగు అన్నారు. గవర్నర్ అధ్యక్షతన నిర్వహించిన ఈ వేడుకల్లో పద్మ భూషణ్, శాంత బయోటెక్నిక్స్ ప్రైవేట్ లిమిటెడ్ చైర్మన్ డాక్టర్ కెఐ.వరప్రసాద్ రెడ్డికి గౌరవ డాక్టరేట్‌ను ప్రదానం చేశారు. డాక్టరేట్ అందుకోవడం గొప్ప అనుభూతిముఖ్య అతిథి కెఐ.వరప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ సొంత విద్యాసంస్థలో గౌరవ డాక్టరేట్ అందుకోవడం ఎంతో అనుభూతిని కలిగిస్తోందన్నారు. కాకినాడ విద్యా, సాంస్కతిక కేంద్రంగా ప్రసిద్ధి చెందిందని, ఇక్కడ గడిపిన విద్యార్థి దశ తన వ్యక్తిత్వ వికాసానికి ఎంతో దోహదపడిందని పేర్కొన్నారు. విద్యార్థులు కేవలం పాఠ్యాంశ జ్ఞానం మాత్రమే కాకుండా, ఆ జ్ఞానాన్ని అన్వయించగల సామర్థ్యాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. అధ్యాపకులు విద్యార్థుల వ్యక్తిత్వాన్ని తీర్చిదిద్దడంలో కీలక పాత్ర పోషిస్తారని పేర్కొంటూ, తన గురువులకు కృతజ్ఞతలు తెలిపారు. విద్యాసంస్థలు పాత పాఠ్యాంశాలకే పరిమితం కాకుండా, కొత్త సాంకేతిక పరిజ్ఞానాలను బోధించాల్సిన అవసరం ఉందన్నారు. స్టార్టప్ కార్యక్రమాలకు ప్రోత్సాహం కల్పించేందుకు విశ్వవిద్యాలయానికి రూ.కోటి విరాళం అందజేయనున్నట్టు తెలిపారు.వర్సిటీ విసి సిఎస్ఆర్ కె.ప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థుల కృషి, క్రమశిక్షణ, పట్టుదల ఫలితంగానే ఈ విజయాన్ని సాధించారని తెలిపారు. వరప్రసాద్ రెడ్డి విజయాలు విద్యార్థులకు ప్రేరణగా నిలుస్తాయని అన్నారు. మహిళా సాధికారతకు ప్రాధాన్యత ఇస్తూ మహిళా విద్యార్థుల ప్రతిభను అభినందించారు. గతేడాది 60కు పైగా ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్స్ నిర్వహించి, 2000 మందికి పైగా అధ్యాపకులకు శిక్షణ అందించినట్టు తెలిపారు. అనేక మంది ఫ్యాకల్టీ సభ్యులకు పదోన్నతులు కల్పించామని చెప్పారు. పరిశోధనలో విశ్వవిద్యాలయం ముందంజలో ఉండి, భారీ గ్రాంట్లు సాధించిందన్నారు. ఇన్నోవేషన్, స్టార్టప్‌లకు ప్రోత్సాహం అందిస్తూ, ఇన్నోవేషన్ ఫెయిర్, హ్యాకథాన్ల ద్వారా విద్యార్థుల సృజనాత్మకతను పెంపొందిస్తున్నామని వివరించారు. పాఠ్యాంశాలను ఆధునిక సాంకేతిక అవసరాలకు అనుగుణంగా సవరించడంతో పాటు, ఎంట్రప్రెన్యూర్షిప్ అభివృద్ధికి ప్రత్యేక కోర్సులు ప్రవేశపెట్టినట్లు తెలిపారు.సాంస్కతిక కేంద్రంగా ప్రసిద్ధి చెందిందని, ఇక్కడ గడిపిన విద్యార్థి దశ తన వ్యక్తిత్వ వికాసానికి ఎంతో దోహదపడిందని పేర్కొన్నారు. విద్యార్థులు కేవలం పాఠ్యాంశ జ్ఞానం మాత్రమే కాకుండా, ఆ జ్ఞానాన్ని అన్వయించగల సామర్థ్యాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. అధ్యాపకులు విద్యార్థుల వ్యక్తిత్వాన్ని తీర్చిదిద్దడంలో కీలక పాత్ర పోషిస్తారని పేర్కొంటూ, తన గురువులకు కృతజ్ఞతలు తెలిపారు. విద్యాసంస్థలు పాత పాఠ్యాంశాలకే పరిమితం కాకుండా, కొత్త సాంకేతిక పరిజ్ఞానాలను బోధించాల్సిన అవసరం ఉందన్నారు. స్టార్టప్ కార్యక్రమాలకు ప్రోత్సాహం కల్పించేందుకు విశ్వవిద్యాలయానికి రూ.కోటి విరాళం అందజేయనున్నట్టు తెలిపారు.వర్సిటీ విసి సిఎస్ఆర్ కె.ప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థుల కృషి, క్రమశిక్షణ, పట్టుదల ఫలితంగానే ఈ విజయాన్ని సాధించారని తెలిపారు. వరప్రసాద్ రెడ్డి విజయాలు విద్యార్థులకు ప్రేరణగా నిలుస్తాయని అన్నారు. మహిళా సాధికారతకు ప్రాధాన్యత ఇస్తూ మహిళా విద్యార్థుల ప్రతిభను అభినందించారు. గతేడాది 60కు పైగా ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్స్ నిర్వహించి, 2000 మందికి పైగా అధ్యాపకులకు శిక్షణ అందించినట్టు తెలిపారు. అనేక మంది ఫ్యాకల్టీ సభ్యులకు పదోన్నతులు కల్పించామని చెప్పారు. పరిశోధనలో విశ్వవిద్యాలయం ముందంజలో ఉండి, భారీ గ్రాంట్లు సాధించిందన్నారు. ఇన్నోవేషన్, స్టార్టప్‌లకు ప్రోత్సాహం అందిస్తూ, ఇన్నోవేషన్ ఫెయిర్, హ్యాకథాన్ల ద్వారా విద్యార్థుల సృజనాత్మకతను పెంపొందిస్తున్నామని వివరించారు. పాఠ్యాంశాలను ఆధునిక సాంకేతిక అవసరాలకు అనుగుణంగా సవరించడంతో పాటు, ఎంట్రప్రెన్యూర్షిప్ అభివృద్ధికి ప్రత్యేక కోర్సులు ప్రవేశపెట్టినట్లు తెలిపారు.

# మతిభ్రమించి మాట్లాడుతున్న సిఎం రేవంత్ రెడ్డి

**కేరళ సిఎం విజయన్‌పై వ్యాఖ్యలు సరికాదు : జాన్‌వెస్లీ**

**హైదరాబాద్ బ్యూరో : ఏప్రిల్ 2: పల్లె వెలుగు**




కేరళ సిఎం విజయన్‌పై తెలంగాణ సిఎం రేవంత్‌రెడ్డి మతిభ్రమించి మాట్లాడుతు న్నారని, విజయన్‌పై వ్యాఖ్యలు దుర్మార్గంగా ఉన్నాయని సిపిఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ ఆగ్రహం వ్యక్తం చేశారు. కేరళలో ఎన్నికల ప్రచారంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలను తాము తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. వనపర్తి జిల్లా కేంద్రంలోని సిపిఎం కార్యాలయంలో గురువారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్‌కు ఓటు వేయడం మోడీకి ఓటు వేయడంతో సమానమని, అది మోడీ సోదరుల విజయమవుతుందని రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలను ఘాటుగా ఖండించారు. తెలంగాణ పర్యటనకు వచ్చినప్పుడు ఒకప్పుడు ప్రధాని మోడీని పెద్దన్నగా ప్రశంసించిన ముఖ్యమంత్రి, ఇప్పుడు విజయన్, మోడీలను సోదరులని మతిభ్రమించి మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ దేశంలో మొదటి స్థానంలో ఉందని, కేరళలో యుడిఎఫ్ గెలవాలని చెప్పడాన్ని విమర్శించారు. కేరళలోని ఎల్‌డిఎఫ్ ప్రభుత్వం విద్యా రంగానికి 24 శాతం నిధులు కేటాయిస్తుండగా, తెలంగాణ 8 శాతం కూడా కేటాయించడం లేదని, అలాంటిది అక్కడికిపోయి పచ్చి అబద్ధాలు మాట్లాడుతున్నారని అన్నారు. కేరళలో ప్రజలకు ఉచిత ఆరోగ్య సంరక్షణ అందిస్తుండగా, తెలంగాణలో వైద్యం వ్యాపారమయం అయిపోయిందని, పేదల ప్రాణం పోయినా పట్టించుకోని పరిస్థితి ఉందని విమర్శించారు. కాంగ్రెస్ పాలిత రాష్ట్రంలోగానీ, బిజెపి పాలిత రాష్ట్రంలోగానీ అసలు పేదవాళ్లే లేరని వాళ్లు ఎందుకు ప్రకటించలేదని నిలదీశారు. ప్రతిఒక్కరూ అక్షరాస్యులు కావడానికి, ఉపాధి అవకాశాలు కల్పించడానికి ఎల్‌డీఎఫ్ ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను ఎవరూ కాదనలేరని అన్నారు. కేరళ ప్రజలు వివేకవంతులని, ప్రతి ఒక్కరూ ఆలోచించి యుడిఎఫ్ కూటమికి తగిన గుణపాఠం నేర్పిస్తారని హెచ్చరించారు.కరళలో ప్రజలకు ఉచిత ఆరోగ్య సంరక్షణ అందిస్తుండగా, తెలంగాణలో వైద్యం వ్యాపారమయం అయిపోయిందని, పేదల ప్రాణం పోయినా పట్టించుకోని పరిస్థితి ఉందని విమర్శించారు. కాంగ్రెస్ పాలిత రాష్ట్రంలోగానీ, బిజెపి పాలిత రాష్ట్రంలోగానీ అసలు పేదవాళ్లే లేరని వాళ్లు ఎందుకు ప్రకటించలేదని నిలదీశారు. ప్రతిఒక్కరూ అక్షరాస్యులు కావడానికి, ఉపాధి అవకాశాలు కల్పించడానికి ఎల్‌డీఎఫ్ ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను ఎవరూ కాదనలేరని అన్నారు. కేరళ ప్రజలు వివేకవంతులని, ప్రతి ఒక్కరూ ఆలోచించి యుడిఎఫ్ కూటమికి తగిన గుణపాఠం నేర్పిస్తారని హెచ్చరించారు. మత సామరస్యాన్ని పరిరక్షించడంలో, సామాజిక న్యాయాన్ని కాపాడటంలో, సంక్షేమం, విద్య, ఆరోగ్య సంరక్షణ వంటి వాటిని ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడంలో ఎల్‌డిఎఫ్ ప్రభుత్వం దేశంలోనే అగ్రగామిగా ఉందని వివరించారు. ఆ రాష్ట్ర ప్రజలు ఎల్‌డిఎఫ్‌కు మరోసారి మద్దతు ఇస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.

## తిమ్మాపురంలో పట్టాదారు పాసుబుక్కుల పంపిణీ



**మహానంది, పల్లె వెలుగు**

మహానంది మండలం తిమ్మాపురం గ్రామంలో రైతులకు ప్రభుత్వ రాజముద్రతో కూడిన నూతన పట్టాదారు పాసు పుస్తకాలను పంపిణీ చేశారు. గురువారం తహశీల్దార్ రమాదేవి మాట్లాడుతూ..ప్రభుత్వం రైతులకు అండగా ఉంటుందని, భూ హక్కుల భద్రతే లక్ష్యంగా ఈ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. 516 పట్టాదార్ పాస్ పుస్తకాలను రైతులకు పంపిణీ చేశామన్నారు. జిల్లాలో ప్రథమంగా 14 గ్రామాల్లో ఈ ప్రక్రియను మొదలు పెట్టినట్టు అందులో తిమ్మాపురం ఉన్నట్లు వివరించారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ కంచర్ల శివయ్య, మండల క్లస్టర్ ఇంచార్జి నరాల చంద్రమౌళీశ్వర్ రెడ్డి, మాజీ మండల అధ్యక్షుడు ఉల్లి మధు, ఆర్ ఐ సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు.

## జనసేన కుటుంబ సభ్యులకు భీమా చెక్కుల పంపిణీ



**ఆళ్లగడ్డ ప్రతినిధి ఏప్రిల్ 2, పల్లె వెలుగు**

ఆళ్లగడ్డ మండలంలోని ఎస్ లింగందిన్నె గ్రామానికి చెందిన బండి యోనా, పేరాయిపల్లి గ్రామానికి చెందిన ఎ దివాకరరెడ్డి ఇటీవల వేర్వేరు ప్రమాదాల్లో మరణించారు. ఈ సంఘటనలను ఇరిగేల సోదరులు పార్టీ దృష్టికి తీసుకెళ్లిన కారణంగా వారి కుటుంబ సభ్యులకు ప్రమాద భీమా చెక్కులను పంపిణీ చేశారు. మృతులకు జనసేన పార్టీలో ప్రమాద భీమా ఉన్నందున వారి కుటుంబ సభ్యులకు ఆసరాగా జనసేన పార్టీ ఐదు లక్షల చెక్కులను గురువారం మంగళగిరి పార్టీ కార్యాలయంలో అందజేసి వారి కుటుంబానికి ఆర్థికంగా చేయూతనిచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు రామ్ తాళ్లూరి, రాయలసీమ ఎలక్షన్ కమిటీ జోన్ సభ్యులు మాబు ఉసేన్ పాల్గొన్నారు.

## అమరావతి నిర్ణయానికి ఆళ్లగడ్డలో ఘనంగా సంబరాలు






**ఆళ్లగడ్డ ప్రతినిధి ఏప్రిల్ 2: పల్లె వెలుగు**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి అమరావతిని శాశ్వత రాజధానిగా చట్టబద్ధ గుర్తింపు లభించిన నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఆనందోత్సవాలు వెల్లువెత్తుతున్నాయి. ఈ నిర్ణయం రాష్ట్ర ప్రజల దీర్ఘకాలిక ఆశయాలకు న్యాయం చేయడమే కాకుండా, అభివృద్ధి దిశగా కీలక మలుపుగా భావిస్తున్నారు. ఈ సందర్భంగా ఆళ్లగడ్డ పట్టణంలో ఎమ్మెల్యే భూమా ఆదేశాల మేరకు పట్టణంలో కౌన్సిలర్ హుస్సేన్ భాష నాగాంజనేయులు టిడిపి కార్యకర్తలు భూమా అభిమానులు బాణాసంచా పేల్చి అనంతరం కేక్ కట్ చేసి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మంత్రి నారా లోకేష్ కృతజ్ఞతలు తెలిపారు పట్టణంలోని అన్ని కార్యాలయాల్లో ముగ్గులతో విద్యుత్ దీపాలంకరణలతో సంబరాలు నిర్వహించారు.కేక్ కట్ చేసి ఆనందాన్ని పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ జ్యోతి రత్నకుమారి , సిబ్బంది ఎంపీడీవో నూర్జాన్ బేగం సిబ్బంది పురపాలక సంఘం శాంటార్ ఇన్స్పెక్టర్ బాలస్వామి పురపాలక సిబ్బంది తదితరులు కేక్ కట్ చేసి తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు.

# 14 వరకు 'సూర్య ఘర్ ఉత్సవ్'

ఆరువేల సోలార్ సిస్టమ్స్ లక్ష్యం : ఎపిఎస్‌పిడిసిఎల్ డైరెక్టర్



నెల్లూరు : ఏప్రిల్ 2: పల్లె వెలుగు

ఎస్సి, ఎస్‌టి గృహ వినియోగదారులకు రూఫ్‌టాప్ సోలార్ సిస్టమ్ ఏర్పాటు చేస్తున్నామని, ఈ నెల 5న జగ్జీవన్ రామ్ జయంతి నుండి 14న డాక్టరు బి.ఆర్.అంబేద్కర్ జయంతి వరకు నెల్లూరు జిల్లాలో 'సూర్య ఘర్ ఉత్సవ్' నిర్వహించి ఆరు వేల సోలార్ సిస్టమ్స్ ఏర్పాటు చేయాలని లక్ష్యంగా తీసుకోవాలని ఎఇలకు ఎపిఎస్‌పిడిసిఎల్ డైరెక్టర్ (టెక్నికల్) కె.గురవయ్య పిలుపునిచ్చారు. గురువారం విద్యుత్తు భవన్‌లో జిల్లాలోని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సోలార్ సిస్టమ్ పట్ల వినియోగదారులకు అవగాహన పెంపొందించాలని అధికారులకు సూచించారు. ఇప్పటికే ఎంపికైన గుత్తేదారులతో సమన్వయం చేసుకుని పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. వ్యవసాయ విద్యుత్ సేవల మంజూరులో నిర్లక్ష్యం వహించే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రతి అసిస్టెంట్ ఇంజనీర్ రైతులతో ప్రత్యక్షంగా మాట్లాడి సీనియారిటీ సేవల మంజూరు విషయంపై స్పష్టత ఇవ్వాలని సూచించారు. సీనియారిటీ జాబితాను సెక్షన్ కార్యాలయ నోటీస్ బోర్డులో ప్రదర్శించాలని ఆదేశించారు. వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించడం సంస్థ లక్ష్యమని, సిఎండి శివశంకర్ లోతేటి మార్గదర్శకత్వంలో వినూత్న కార్యక్రమాలు అమలు చేస్తున్నామని తెలిపారు. 'డయల్ యువర్ సిఎండి', 'కరెంటోళ్ల జనబాట' వంటి కార్యక్రమాల ద్వారా వినియోగదారుల సమస్యలను నేరుగా పరిష్కరిస్తున్నామని వివరించారు. స్మార్ట్ మీటర్లపై అపోహలు, చెక్ మీటర్లపై సందేహాలు నివృత్తి చేయాలని సూచించారు. విద్యుత్ అంతరాయాలు, లో వోల్టేజ్ సమస్యలు వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. సమావేశంలో సూపరింటెండింగ్ ఇంజనీర్ కె.రాఘవేంద్రం, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (టెక్నికల్) బాలచంద్ర, కోవూరు రమేష్ చౌదరి, కావలి బెనర్జీ, ఆత్మకూరు బాను నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఉభయ సభల్లో అమరావతికి చట్టబద్ధతపై హర్షం వ్యక్తం చేసిన కర్నూలు నగరపాలక ఉద్యోగులు



పల్లె వెలుగు కర్నూలు రిపోర్టర్ :

పార్లమెంటు ఉభయ సభల్లో రాజధానిగా అమరావతికి చట్టబద్ధత బిల్లు ఆమోదం పొందటంపై నగరపాలక ఉద్యోగులు హర్షం వ్యక్తం చేశారు గురువారం రాత్రి 7 గంటలకు అదనపు కమిషనర్ ఆర్‌జివి కృష్ణ, డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్, ఉద్యోగులు కొవ్వొత్తు పట్టుకొని హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అదనపు కమిషనర్ మాట్లాడుతూ.. అమరావతి చట్టబద్ధంగా ఆమోదం పొందడం ఆంధ్రులకు దక్కిన గౌరవమని అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ చిన్నరాముడు, సూపరింటెండెంట్లు ఇశ్రాయేలు, రామక్రిష్ణ, సిబ్బంది శ్రీనివాసులు, వీరకుమార్, వినోద్, తదితరులు పాల్గొన్నారు.?

## ఐప్యాక్ కార్యాలయాల్లో ఇడి సోదాలు




న్యూఢిల్లీ : రాజకీయ వ్యూహ రచన సంప్రదింపుల సంస్థ అయిన ఐప్యాక్ కార్యాలయాల్లో గురువారం నాడు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇడి) సోదాలు చేపట్టింది. పశ్చిమ బెంగాల్‌లో బొగ్గు అక్రమ రవాణా (స్మగ్లింగ్) కేసుకు సంబంధించి ఈ తనిఖీలు చేపట్టినట్లు సంబంధిత అధికారులు తెలిపారు. ఢిల్లీ, బెంగళూరు, హైదరాబాద్‌లోని ఐప్యాక్ కార్యాలయాల్లో ఏకకాలంలో ఇడి అధికారులు సోదాలు నిర్వహించారు.

# శనగల కొనుగోలు లక్ష్యాన్ని పెంచండి

కేంద్రానికి సిఎం లేఖ

అమరావతి బ్యూరో :

రాష్ట్రంలో శనగల కొనుగోలు లక్ష్యాన్ని మరింత పెంచాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కేంద్రాన్ని కోరారు. ఈ మేరకు కేంద్ర వ్యవసాయ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌కు లేఖ రాశారు. ప్రస్తుతం రాష్ట్రంలో మార్క్‌ఫెడ్ ద్వారా 72 వేల టన్నులు, నాఫెడ్ ద్వారా 12 వేల టన్నులు కొనుగోలు చేశాయని, మొత్తం 84 వేల టన్నులు కొనుగోలు చేశాయని పేర్కొన్నారు. కేంద్రం అనుమతించిన లక్ష్యం 94,500 టన్నులను త్వరలోనే చేరుకోవడం జరుగుతుందని లేఖలో




తెలిపారు. వ్యవసాయ శాఖ అంచనాల ప్రకారం ఈ ఏడాది శనగ సాగు విస్తీర్ణం 3.88 లక్షల హెక్టార్లకు చేరగా, ఉత్పత్తి 4.57 లక్షల టన్నుల వరకు ఉండే అవకాశం ఉందన్నారు. ప్రస్తుతం కేంద్రం కేటాయించిన కొనుగోలు లక్ష్యం 94,500 మెట్రిక్ టన్నులకే పరిమితం కావడంతో, పెరిగిన ఉత్పత్తిని దృష్టిలో ఉంచుకొని అదే స్థాయికి కొనుగోళ్లను పెంచాలని కేంద్రాన్ని ముఖ్యమంత్రి కోరారు. ఇప్పటికే మార్కెట్లో ధరలు కనీస మద్దతు ధర కంటే తక్కువగా ఉండటంతో రైతులు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలపై ఆధారపడుతున్నారని వెల్లడించారు. ఈ పరిస్థితుల్లో రైతులకు గిట్టుబాటు ధర లభించేందుకు అదనపు కొనుగోళ్లు అత్యవసరమని ప్రభుత్వం భావిస్తోందని పేర్కొన్నారు. రైతుల ప్రయోజనాల పరిరక్షణకు కట్టుబడి ఉన్న రాష్ట్రప్రభుత్వం, కేంద్రం సానుకూలంగా స్పందిస్తుందని ఆశాభావం వ్యక్తం చేసింది. వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు శనగరైతుల సమస్యలు ఇటీవలే ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లడంతో ఆయన కేంద్రానికి లేఖ రాశారు.

# రాజ్యాంగ విలువలపై వేటు -విదేశీ విరాళాల నియంత్రణ చట్టం

ఏప్రిల్ 2: పల్లె వెలుగు

(ఎఫ్‌సిఆర్‌ఎ)కు కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన తాజా సవరణలతో స్వచ్ఛంద సంస్థలకు, కొన్ని మైనార్టీ మతాల వారు నిర్వహించే కార్యకలాపాలకు రాజ్యాంగం ఇచ్చిన హక్కులు ప్రశ్నార్థకం కానున్నాయి. ఈ ప్రతిపాదనలకు దేశ వ్యాప్తంగా వ్యక్తమవుతున్న తీవ్ర వ్యతిరేకతను నరేంద్రమోడీ ప్రభుత్వం ఏ మాత్రం పట్టించుకోకుండా లోక్‌సభలో బిల్లును ప్రవేశపెట్టడం దారుణం. విదేశీ నిధులను ఉపయోగించి దేశంలో మత మార్పిడులు జరుపుతున్నారంటూ ఎన్నాళ్లగానో ఆర్‌ఎస్‌ఎస్ చేస్తున్న ఆరోపణల ఆధారంగా కేంద్ర ప్రభుత్వం రూపొందించిన ఈ సవరణ బిల్లు ప్రజాస్వామ్య, లౌకిక విలువలను తుంగలో తొక్కుతోంది. విదేశీ విరాళాలు స్వీకరించే సంస్థలు నిర్ణీత గడువులో తమ లైసెన్స్‌ను పునరుద్ధరించుకోకపోతే, లేదా ఏ కారణంతోనైనా రద్దు అయిన లైసెన్స్‌ను నిర్దిష్ట కాలంలో తిరిగి పొందలేకపోతే, ఆ సంస్థల ఆస్తులు ఆటోమేటిక్‌గా ప్రభుత్వానికి లేదా, ప్రభుత్వ సంస్థకు బదిలీ అవుతాయంటూ చేర్చిన నిబంధన అత్యంత దుర్మార్గం! ఈ నిబంధన ద్వారా స్వచ్ఛంద సంస్థల సామూహిక భవనాలు, మైనారిటీలకు చెందిన ఏ ఆస్తినైనా, చివరకు అది ప్రార్థనా స్థలం అయినా స్వాధీనం చేసుకునే అధికారం ప్రభుత్వానికి దఖలు పడుతుంది. ఇలా స్వాధీనం చేసుకున్న ఆస్తులు శాశ్వతంగా ప్రభుత్వానికే దక్కేలా నిబంధనలు రూపొందించారు. లైసెన్స్ పునరుద్ధరణ అధికారం పూర్తిగా కేంద్ర ప్రభుత్వానికే ఉండడంతో, సాంకేతిక కారణాలు చూపించి లైసెన్స్ నిరాకరించే అవకాశం ఉందని, తద్వారా ఆస్తులను సులభంగా స్వాధీనం చేసుకుంటుందంటూ వ్యక్తమవుతున్న భయాలను ఏమాత్రం కొట్టివేయలేము. నిర్దిష్ట కాలంలో లైసెన్స్ పునరుద్ధరించకపోతే విదేశీ విరాళాలు స్వీకరించే అనుమతి దానంతటదే రద్దు అవుతుందని కూడా బిల్లులో పేర్కొన్నారు. దీని ద్వారా ఎప్పుడైనా, ఏ సంస్థకైనా విదేశీ విరాళాల అనుమతిని రద్దు చేసే అవకాశం కూడా ప్రభుత్వానికి లభిస్తుంది. ఇది ఆ సంస్థల ఊపిరి తీసేయడం మినహా మరొకటి కాదు. స్వచ్ఛంద సంస్థలకు విదేశీ విరాళాలను నియంత్రిస్తూ ఎమర్జెన్సీ సమయంలో ఇందిరా గాంధీ ప్రభుత్వం తొలుత ఈ చట్టాన్ని తీసుకు వచ్చింది. 2020లో మరిన్ని కఠిన నిబంధనలను చేర్చారు. తాజా సవరణల ద్వారా స్వచ్ఛంద సేవా రంగాన్ని పూర్తిగా ప్రభుత్వ నియంత్రణలోకి తీసుకువచ్చే ప్రయత్నం చేస్తుండటం అత్యంత ప్రమాదకరం! మన రాష్ట్రంలో అనంతపురం కేంద్రంగా పనిచేసే రూరల్ డెవలప్‌మెంట్ ట్రస్ట్ (ఆర్‌డిటి) ఉదంతమే దీనికి ఒక స్పష్టమైన ఉదాహరణ. వెనుకబడిన రాయలసీమ ప్రాంతంలో దశాబ్దాలుగా పేదరికం, విద్య, వైద్య రంగాల్లో నిరుపమానమైన సేవలు అందిస్తున్న ఆర్‌డిటి లైసెన్స్‌ను కేంద్ర ప్రభుత్వం సాంకేతిక కారణాలతో నిలిపివేసిన సంగతి తెలిసిందే. దీంతో కులమతాలకు, పార్టీలకు అతీతంగా ప్రజలు రోడ్లపైకి వచ్చి నిరసనలు తెలిపారు. కేంద్ర ప్రభుత్వానికి పోస్ట్‌కార్డుల ద్వారా తమ గోడును వెళ్లబోసుకున్నారు. చివరకు ప్రజా ఒత్తిడికి తలొగ్గి ఆ సంస్థ లైసెన్స్‌ను కేంద్రం పునరుద్ధరించాల్సి వచ్చింది. నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దేశ వ్యాప్తంగా 21,700 సంస్థలు ఇలా లైసెన్స్ కోల్పోయాయన్నది అనధికార సమాచారం. దీనిపై రాజ్యసభ సభ్యుడు జాన్ బ్రిట్టాస్ అడిగిన ప్రశ్నకు పార్లమెంట్‌లో సమాధానం ఇవ్వడానికి కేంద్ర హోంమంత్రిత్వశాఖ నిరాకరించడం గమనార్హం. అదే సమయంలో ఆర్‌ఎస్‌ఎస్ అనుబంధ సంస్థలకు కొత్తగా పెద్ద ఎత్తున లైసెన్స్‌లు దక్కుతుండటంతో మైనారిటీలపై వివక్ష చూపడమే ఈ సవరణల ప్రధాన లక్ష్యమన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. దేశ భద్రత, పారదర్శకత పేరిట ఏకపక్ష నిర్ణయాలు తీసుకోవడం వల్ల మైనారిటీలలో, స్వచ్ఛంద సంస్థలలో తీవ్ర ఆందోళన నెలకొంది. ఈ నేపథ్యంలోనే సిపిఎం ప్రధాన కార్యదర్శి ఎం.ఏ. బేబీ, కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్‌లు ప్రధానికి వేర్వేరుగా రాసిన లేఖల్లో ప్రతిపాదిత సవరణ బిల్లును వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. దేశవ్యాప్త వ్యతిరేకతను పరిగణనలోకి తీసుకోకుండా, ఏకపక్షంగా ఇటువంటి వివాదాస్పద బిల్లులను పార్లమెంట్‌లో ఆమోదింపజేయాలని చూడటం రాజ్యాంగ విలువలకే గొడ్డలి పెట్టు. సేవా సంస్థల గొంతు నొక్కడం మానేసి, ప్రజాస్వామ్య స్ఫూర్తితో కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగబద్ధంగా వ్యవహరించాలి.స్వచ్ఛంద సంస్థలకు విదేశీ విరాళాలను నియంత్రిస్తూ ఎమర్జెన్సీ సమయంలో ఇందిరా గాంధీ ప్రభుత్వం తొలుత ఈ చట్టాన్ని తీసుకు వచ్చింది. 2020లో మరిన్ని కఠిన నిబంధనలను చేర్చారు. తాజా సవరణల ద్వారా స్వచ్ఛంద సేవా రంగాన్ని పూర్తిగా ప్రభుత్వ నియంత్రణలోకి తీసుకువచ్చే ప్రయత్నం చేస్తుండటం అత్యంత ప్రమాదకరం! మన రాష్ట్రంలో అనంతపురం కేంద్రంగా పనిచేసే రూరల్ డెవలప్‌మెంట్ ట్రస్ట్ (ఆర్‌డిటి) ఉదంతమే దీనికి ఒక స్పష్టమైన ఉదాహరణ. వెనుకబడిన రాయలసీమ ప్రాంతంలో దశాబ్దాలుగా పేదరికం, విద్య, వైద్య రంగాల్లో నిరుపమానమైన సేవలు అందిస్తున్న ఆర్‌డిటి లైసెన్స్‌ను కేంద్ర ప్రభుత్వం సాంకేతిక కారణాలతో నిలిపివేసిన సంగతి తెలిసిందే. దీంతో కులమతాలకు, పార్టీలకు అతీతంగా ప్రజలు రోడ్లపైకి వచ్చి నిరసనలు తెలిపారు. కేంద్ర ప్రభుత్వానికి పోస్ట్‌కార్డుల ద్వారా తమ గోడును వెళ్లబోసుకున్నారు. చివరకు ప్రజా ఒత్తిడికి తలొగ్గి ఆ సంస్థ లైసెన్స్‌ను కేంద్రం పునరుద్ధరించాల్సి వచ్చింది. నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దేశ వ్యాప్తంగా 21,700 సంస్థలు ఇలా లైసెన్స్ కోల్పోయాయన్నది అనధికార సమాచారం. దీనిపై రాజ్యసభ సభ్యుడు జాన్ బ్రిట్టాస్ అడిగిన ప్రశ్నకు పార్లమెంట్‌లో సమాధానం ఇవ్వడానికి కేంద్ర హోంమంత్రిత్వశాఖ నిరాకరించడం గమనార్హం. అదే సమయంలో ఆర్‌ఎస్‌ఎస్ అనుబంధ సంస్థలకు కొత్తగా పెద్ద ఎత్తున లైసెన్స్‌లు దక్కుతుండటంతో మైనారిటీలపై వివక్ష చూపడమే ఈ సవరణల ప్రధాన లక్ష్యమన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. దేశ భద్రత, పారదర్శకత పేరిట ఏకపక్ష నిర్ణయాలు తీసుకోవడం వల్ల మైనారిటీలలో, స్వచ్ఛంద సంస్థలలో తీవ్ర ఆందోళన నెలకొంది. ఈ నేపథ్యంలోనే సిపిఎం ప్రధాన కార్యదర్శి ఎం.ఏ. బేబీ, కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్‌లు ప్రధానికి వేర్వేరుగా రాసిన లేఖల్లో ప్రతిపాదిత సవరణ బిల్లును వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. దేశవ్యాప్త వ్యతిరేకతను పరిగణనలోకి తీసుకోకుండా, ఏకపక్షంగా ఇటువంటి వివాదాస్పద బిల్లులను పార్లమెంట్‌లో ఆమోదింపజేయాలని చూడటం రాజ్యాంగ విలువలకే గొడ్డలి పెట్టు. సేవా సంస్థల గొంతు నొక్కడం మానేసి, ప్రజాస్వామ్య స్ఫూర్తితో కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగబద్ధంగా వ్యవహరించాలి. ప్రధాన కార్యదర్శి ఎం.ఏ. బేబీ,




కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్‌లు ప్రధానికి వేర్వేరుగా రాసిన లేఖల్లో ప్రతిపాదిత సవరణ బిల్లును వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. దేశవ్యాప్త వ్యతిరేకతను పరిగణనలోకి తీసుకోకుండా, ఏకపక్షంగా ఇటువంటి వివాదాస్పద బిల్లులను పార్లమెంట్‌లో ఆమోదింపజేయాలని చూడటం రాజ్యాంగ విలువలకే గొడ్డలి పెట్టు. సేవా సంస్థల గొంతు నొక్కడం మానేసి, ప్రజాస్వామ్య స్ఫూర్తితో కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగబద్ధంగా వ్యవహరించాలి.స్వచ్ఛంద సంస్థలకు విదేశీ విరాళాలను నియంత్రిస్తూ ఎమర్జెన్సీ సమయంలో ఇందిరా గాంధీ ప్రభుత్వం తొలుత ఈ చట్టాన్ని తీసుకు వచ్చింది. 2020లో మరిన్ని కఠిన నిబంధనలను చేర్చారు. తాజా సవరణల ద్వారా స్వచ్ఛంద సేవా రంగాన్ని పూర్తిగా ప్రభుత్వ నియంత్రణలోకి తీసుకువచ్చే ప్రయత్నం చేస్తుండటం అత్యంత ప్రమాదకరం! మన రాష్ట్రంలో అనంతపురం కేంద్రంగా పనిచేసే రూరల్ డెవలప్‌మెంట్ ట్రస్ట్ (ఆర్‌డిటి) ఉదంతమే దీనికి ఒక స్పష్టమైన ఉదాహరణ. వెనుకబడిన రాయలసీమ ప్రాంతంలో దశాబ్దాలుగా పేదరికం, విద్య, వైద్య రంగాల్లో నిరుపమానమైన సేవలు అందిస్తున్న ఆర్‌డిటి లైసెన్స్‌ను కేంద్ర ప్రభుత్వం సాంకేతిక కారణాలతో నిలిపివేసిన సంగతి తెలిసిందే. దీంతో కులమతాలకు, పార్టీలకు అతీతంగా ప్రజలు రోడ్లపైకి వచ్చి నిరసనలు తెలిపారు. కేంద్ర ప్రభుత్వానికి పోస్ట్‌కార్డుల ద్వారా తమ గోడును వెళ్లబోసుకున్నారు. చివరకు ప్రజా ఒత్తిడికి తలొగ్గి ఆ సంస్థ లైసెన్స్‌ను కేంద్రం పునరుద్ధరించాల్సి వచ్చింది. నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దేశ వ్యాప్తంగా 21,700 సంస్థలు ఇలా లైసెన్స్ కోల్పోయాయన్నది అనధికార సమాచారం. దీనిపై రాజ్యసభ సభ్యుడు జాన్ బ్రిట్టాస్ అడిగిన ప్రశ్నకు పార్లమెంట్‌లో సమాధానం ఇవ్వడానికి కేంద్ర హోంమంత్రిత్వశాఖ నిరాకరించడం గమనార్హం. అదే సమయంలో ఆర్‌ఎస్‌ఎస్ అనుబంధ సంస్థలకు కొత్తగా పెద్ద ఎత్తున లైసెన్స్‌లు దక్కుతుండటంతో మైనారిటీలపై వివక్ష చూపడమే ఈ సవరణల ప్రధాన లక్ష్యమన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. దేశ భద్రత, పారదర్శకత పేరిట ఏకపక్ష నిర్ణయాలు తీసుకోవడం వల్ల మైనారిటీలలో, స్వచ్ఛంద సంస్థలలో తీవ్ర ఆందోళన నెలకొంది. ఈ నేపథ్యంలోనే సిపిఎం ప్రధాన కార్యదర్శి ఎం.ఏ. బేబీ, కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్‌లు ప్రధానికి వేర్వేరుగా రాసిన లేఖల్లో ప్రతిపాదిత సవరణ బిల్లును వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. దేశవ్యాప్త వ్యతిరేకతను పరిగణనలోకి తీసుకోకుండా, ఏకపక్షంగా ఇటువంటి వివాదాస్పద బిల్లులను పార్లమెంట్‌లో ఆమోదింపజేయాలని చూడటం రాజ్యాంగ విలువలకే గొడ్డలి పెట్టు. సేవా సంస్థల గొంతు నొక్కడం మానేసి, ప్రజాస్వామ్య స్ఫూర్తితో కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగబద్ధంగా వ్యవహరించాలి.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 EDITOR; M Mahesh Babu RNI No: APTEL/2012/46499Phone No 9849499960,9059696959 Email id: Pallevelugunews9@gmail.com